నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
మంగళవారం | డిసెంబర్ 12, 2023 | www.navatelangana.com

ఫర్టిలైజర్ షాపుల్లో ఏడిఏ తనిఖీలు

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని ఫర్టిలైజర్, పెస్టిసైడ్ షాపులను వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ్ చంద్ర, మండల వ్యవసాయ అధికారి పరమేశ్వర్ ఆకస్మికంగా సోమవారం తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీ నిర్వహించి లైసెన్సుల్లో పీఎల్‌లు నమోదు చేసుకోనంతవరకు అమ్మకం నిలుపుదల కోసం డీలర్లకి నోటీసులను జారీచేశారు. రైతులు ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్ షాపుల్లో అమ్మకం చేసిన ప్రతి దానికి బిల్లులను ఇవ్వాలని తెలిపారు. ఎరువులు తీసుకునే ప్రతి రైతుకు ఈపాస్ ద్వారానే ఎరువులను అంది వ్వాలని తెలిపారు. బయోమందులను అమ్మకం చేసే ఫర్టిలైజర్ షాపు వారు జి 2 ఫామ్ షాపులో ఉంచుకోవాలని సూచించారు. పై చర్యలను ఉల్లంఘటించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు.

అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన రాయపర్తి

నవతెలంగాణ-రాయపర్తి



స్వామియే శరణం అయ్యప్ప.. అయ్యప్ప శరణం స్వామియే.. శరణం శరణం అయ్యప్ప స్వామి అంటూ అయ్యప్ప స్వాములు సోమవారం రాయపర్తి మండల కేంద్రం నుండి పాలకుర్తి సోమనాథుడి దేవాలయం వరకు మహా పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా గురుస్వామి పోగులకొండ అశోక్ స్వామి మాట్లాడుతూ నేడు చేపట్టిన పాదయాత్ర తదుపరి చేపట్టబోయే శబరిమల యాత్రకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరం భగవత్రామ్ బుద్ధ సత్యనారాయణ, పోగులకొండ వేణు, ఎనగందుల యాదగిరి, కుంట రవి, ఆవుల రమేష్, సూదం భగవత్ రామ్, రాపాక ప్రశాంత్, చేగొండ సాయి, నరేష్, శ్రావణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు అధైర్యపడొద్దు... అండగా ఉంటా

- ఒక్క ప్రాజెక్టు వెనక్కి పోయినా.. నిధులు రద్దైనా

ప్రజాక్షేత్రంలో నిలదీస్తాం : మాజీ ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నర్సంపేట

ఎన్నికల్లో ఓటమిపై కార్యకర్తలు అధైర్యపడొద్దని తాను అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పద్మశాలి గార్డెన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యర్తల సమావేశంలో ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు కృతజ్ఞతలు చెబుతూ మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలు తాను చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సక్రమంగా అర్ధంచేసుకోలేక పోగా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై కొత్తఆశలతో ఓటేసినట్లు భావిస్తున్నామన్నారు. పోరాటాలు కొత్తేమికాదని, గెలుపు ఓటములు కొత్తేమి కాదన్నారు. నియోజకవర్గానికి అత్యధిక నిధులు తీసుకొచ్చి అనేక ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. రూ.700ల కోట్ల నిధులతో మంజూరైన వివిధ పనులను రద్దు చేయాలనే ప్రయత్నం సరైంది కాదన్నారు. తాను తీసుకొచ్చిన జీవోలు దొంగవని చెన్నారావుపేట పోలీసు స్టేషన్‌లో నాపై కేసులు పెట్టించడం దిగజారు రాజకీయాలకు నిదర్శమని విమర్శించారు. గెలిచిన వారం రోజులకే చిల్లర రాజకీయాలకు దిగడం వారి విజ్ఞత ఎంటో తెలియజేస్తుందన్నారు. ప్రభుత్వం దొంగ జీవోలు ఎలా ఇస్తుందో చెప్పాలన్నారు. దమ్ముంటే వ్యవసాయ శాఖ మంత్రిచే సమీక్ష సమావేశం నిర్వహించాలన్నారు. దొంగజీవోలతై కాంగ్రెస్‌కు చెందిన రైతులకు ఎలా లబ్దిచేకూరుతుందని ప్రశ్నించారు. మంజూరైన ఒక్క రూపాయి రద్దు చేసినా ప్రజాక్షేత్రంలో నిలదీస్తామన్నారు. చేతనైతే ఆ నిధులపై పర్యవేక్షణ చేయాలని తప్పులు ఉంటే అసెంబ్లీలో ప్రశ్నించాలని హితువు పలికారు. రాబోయే స్థానికసంస్థల్లో అత్యధిక స్థానాలు గెలిపించుకోవడానికి కార్యకర్తలు కృషి చేయాలని ఇందుకోసం తాను బాధ్యతవహిస్తానని భరోసానిచ్చారు. ఈ సమవేశంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, రాయిడి రవీందర్‌రెడ్డి, మునిగాల వెంకట్ రెడ్డి, నల్లా మనోహర్ రెడ్డి, బుర్రి తిరుపతి, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, బత్తిని శ్రీనివాస్, పాలెపు రాజేశ్వరావు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంటును కబ్జా చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-రాయపర్తి



గ్రామపంచాయతీకి చెందిన వాటర్ ప్లాంట్‌ను కబ్జా చేసి స్వాధీనం చేసుకోవాలనుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కేశవపురం గ్రామపంచాయతీ కార్యదర్శి మడ్డి శివకుమార్ సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. వివరాల్లోకి వెళితే శివకుమార్ తెలిపిన కథనంమేరకు గ్రామానికి చెందిన గాజుల రవీందర్ 2013 సంవత్సరంలో ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ తరపున వాటర్ ప్లాంట్ నిర్మాణం నిమిత్తం సర్వే నెంబర్ 31గల 1గుంట స్థలాన్ని గ్రామపంచాయతీకి విరాళంగా అందించారు. ఈ భూమిపై ముస్ముందు రవీందర్ నుండి గాని, తన వారాసుల నుండి గాని ఎలాంటి అభ్యంతరాలు ఉండవని రాతపూర్వకంగా తెలిపినట్లు వివరించారు. ప్రస్తుతం విరాళంగా ఇచ్చిన భూమిని గ్రామానికి చెందిన కొందరు కబ్జా చేయాలని ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీతో గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. వాటర్ ప్లాంటును కబ్జా చేయాలని చూస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ఘనంగా భారతీయ భాషా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల పరిధిలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతీ య భాషా దినోత్సవాన్ని హెచ్ ఎం చిదురాల మాధవి ఆధ్వ ర్యంలో సోమవారం ఘనం గా నిర్వహించారు. అనంతరం మాధవి మాట్లాడు తూ వివిధ ప్రాంతాలలోని ప్రజల మధ్య భాషా సామర స్యం సృష్టించడానికి అన్ని వి ద్యా సంస్థలు ప్రతి సంవత్స రం డిసెంబర్ 11 న 'భారతీ య భాషా దివస్'ని నిర్వహిస్తున్నాయన్నారు. సందర్భంగా విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, ఉపన్యాసం, వ్యాసరచన, గేయాలు,నత్యాలు, మహనీయుల వేషధారణ కార్యక్రమాలు నిర్వహించిబహుమ తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేముల మమత, కల్వచర్ల మోహన్‌రావు, శశిధర్, పిన్నింటి బాలాజీ రావు, జి.సుందర్, కె. మాధవి, తలకోటి మురళి, పితఅటి రవీందర్,జూనియర్ అసిస్టెంట్ జాహేద్ పాల్గొన్నారు.

లక్ష్యం ఘనం... కొనుగోళ్లు స్వల్పం...



- 1.20 లక్షల టన్నులకుగాను 44,791 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు
- నేటికీ 2065 మంది ఖాతాల్లో జమకాకుండా రూ.24.38 కోట్లు పెండింగ్..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి : హన్మకొండ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి 132 కొనుగోలు కేంద్రాలను తెరిచినా, 115 కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేశారు. జిల్లాలో వానాకాలం సీజన్‌లో 1 లక్షా 20 వేల టన్నులను కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. కాని అధికారులు ఇప్పటి వర కు 59వేల 403 (50 శాతం) టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారు. 8,997 మంది రైతుల నుండి ఈ ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందుకుగాను ఇప్పటి వరకు మొత్తం 98.63 కోట్లకుగాను రూ.74.25 కోట్లను చెల్లించారు. మరో 24.38 కోట్లను రైతులకు చెల్లించాల్సి వుంది. ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరగడంతో తుఫాను ప్రభావంతో తడిసిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇదిలావుంటే కొనుగోలు చేసిన ధాన్యానికి సకాలంలో చెల్లింపులు జరుగడం లేదు. మరో 2065 మంది రైతులకు నేటికీ రూ.24.38 కోట్లను చెల్లించాల్సి వుంది. హన్మకొండ జిల్లాలో వానాకాలం సీజన్‌లో 1 లక్షా 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించినా, ఇప్పటి వరకు అధికారులు కేవలం 59 వేల 403 టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారు. గ్రేడ్ ఎ ధాన్యం 54 వేల 602 మెట్రిక్ టన్నులు, కామన్ రకం 4,801 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారు. జిల్లాలో అధికారులు లక్ష్యానికి ఆమడదూరంలో కొనుగోళ్లున్నాయి. ఇప్పటికీ అడపాదడపా కొనుగోళ్లు ఆసగుతున్నాయి. ఇదిలావుంటే తాజాగా తుఫాను ప్రభావంతో జిల్లాలో చాలా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతులు వర్షంలో, చలిగాలుల్లో తీవ్ర సమస్యలను ఎదుర్కొన్నా, కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపుల్లో తీవ్రజాప్యం జరుగుతుంది.

ప్రతిపాదనలు భళా..

హన్మకొండ జిల్లాలో ఐకెపికి సంబంధించి 46, పిఎసిఎస్‌లకు సంబంధించి 104 కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన అధికారులు ఐకెపికి సంబంధించి 42, పిఎసిఎస్‌లకు సంబంధించి 90 కేంద్రాలను మాత్రమే ఏర్పాటు చేశారు. ఇందులో ఐకెపికి కేంద్రాలు 42, పిఎసిఎస్‌లు 90 మాత్రమే ప్రారంభించారు.

లక్ష్యం 1 లక్షా 20 వేల టన్నులు..

వానాకాలం సీజన్‌లో జిల్లాలో 1 లక్షా 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటి వరకు 59 వేల 403 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారు. లక్ష్యంలో 50 శాతం మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేశారు. పాలకుల మాటలు ఎంత ఘనంగా వున్నా క్షేత్రస్థాయిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో నిర్దేశించుకున్న లక్ష్యంలో కేవలం 50 శాతం మాత్రమే కొనుగోళ్లు జరగడం గమనార్హం.

రూ.24.38 కోట్లు పెండింగ్..

జిల్లాలో 8,887మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసినా అధికార యంత్రాంగం 98.63 కోట్లను చెల్లించాల్సి వుండగా, ఆన్‌లైన్ చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. దీంతో 6932 మంది రైతులకు రూ.74.25 కోట్లను మాత్రమే చెల్లించారు. మరో 2,065 మంది రైతులకు మరో రూ.24.38 కోట్లను చెల్లించాల్సి వుంది. ఈ చెల్లింపులు పూర్తి చేయడానికి మరెంత కాలం పడుతుందో మరీ.

ప్రజా వినతులను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్





నవతెలంగాణ-వరంగల్

ప్రజల నుండి స్వీకరించిన వినతులు త్వరితగతిన పరిష్కరించాల ని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదే శించారు.జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హా లులో సోమవారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య వివిధ శాఖల జిల్లా అధికా రులతో కలసి ప్రజావాణి కార్యక్ర మంలో ప్రజల నుండి వినతులు స్వీక రించారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో 47దరఖాస్తులు రాగా ఎ క్కువగా పెన్షన్, భూసమస్యలపై ఉన్నాయని, ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల జిల్లా అధికారులకు ఎండార్స్ మెంట్ చేసి త్వరిత గ తిన సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యలను మానవతాదృక్పథంతో వేగవంతంగా పరిష్కరించాలని, పరిష్కరించలే ని దరఖాస్తులను సంబంధిత దరఖాస్తు దారుడికి రాత పూర్వకంగా తెల పాలని, అలాగే మళ్లీ ప్రజావాణికు రాకుండా చూడాలని జిల్లా అధికా రు లకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈ వో రాంరెడ్డి, డీఆర్డీవో సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జీడబ్ల్యుఎంజీలో అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్

సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్క రించుకొని బల్దీ యా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్ర మంలో అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్ తో పాటు వివిధ విభాగా లకు చెందిన ఉన్నతాదికారులు పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీ కరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారు లకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీక రించిన ఫిర్యాదుల వివరాలు విభా గాల వారిగా ఇంజనీరింగ్09,హెల్త్, సానిటేషన్ 6, ప్రాపర్టీటాక్స్ (రెవె న్యూ) 6, టౌన్ ప్లానింగ్ 28, హర్టికల్చర్ 1, మొత్తం 50 వినతులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ కృష్ణారావు, సిటీ ప్లాన ర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డిప్యూటీ కమిషనర్, రవీందర్, హెచ్‌ఓరమేష్, టీపీఆర్వో రాజేష్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీని కూలీలు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ

నవతెలంగాణ-సంగెం

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా సంగెం గ్రామంలోని నక్కల తూము నుండి మాదారపు భాస్కర్ భూమి వరకు రూ.8 లక్షల విలువగల రోడ్డు పనులను ఎంపీపీ కందగట్ల కళావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధిహామీ పనికి వచ్చిన కూలీలకు కొలతల ప్రకారం పని చేస్తే రోజుకు రూ.272లు వస్తాయని అన్నారు. గ్రామంలోని ఉపాధి హామీ కూలీలందరూ సద్వినియోగపరుచుకోవాలనికోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండేటిబాబు,ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, రైతుబంధు అధ్యక్షులు కందగట్ల నరహరి, మెట్టు పల్లి ఏలీయా, జేఈ గణేష్, ఇంచార్జీ ఏపీఓ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉపేందర్, కూలీలు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ ...

కుంటపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను ఎంపీపీ కందగట్ల కళావతి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంగన్వాడీ టీచర్లు సుజాత,విజయను పిల్లలకు ఇస్తున్న బాలామృతం, గుడ్లు, ఇతర పౌష్టిక ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు.పిల్లల కోసం వండిన వంటలను రుచి చూసి పరిశీలించి సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ కావటి వెంకటయ్య, ఉప సర్పంచ్ జక్కు దుడయ్య, కార్యదర్శి మొహమ్మద్ వాజిద్,వార్డు సభ్యులు చిర్ర సాంబరాజు, మాడిశెట్టి భాగ్యలక్ష్మి, బోనాల ప్రియాంక,ఎనపోతుల గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

శివ కళ్యాణ మహోత్సవంలో గుండేటి

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాశిబుగ్గలోని మార్కండేయ దేవాలయంలో సోమవారం జరిగిన శివకళ్యాణ మహోత్సవంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ తన కుటుంబంతో కలిసి పాల్గొని పూజలు నిర్వహించారు. శివపార్వ తుల కళ్యాణానికి గుండేటి నరేంద్రకుమార్ తన కుటుంబం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.కార్యక్రమంలో గుండేటి నరేంద్ర కూతురు అల్లుడు, ఎస్ఆర్‌ఐలు నవీన-వంశీ దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు గణేష్, మాజీ కార్పొరేటర్ బయ్యస్వామి, తోట బాలరాజు, వలపదాసు గోపి, చంద్ర శేఖర్, సతీష్, ఆంజనేయులు, ఓంప్రకాష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ జోగానందు సోమవారం తెలిపారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ లైన్ పునరుద్ధరన చేయడం జరుగుతుందన్నారు కావున ఉదయం 9 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు చెన్నారావుపేట మొగ్ధంపురం పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

జీడీఎస్‌లపై వివక్షను విడనాడాలి

నవతెలంగాణ-నెక్కొండ



గ్రామాల్లో ప్రజలకు తపాలాశాఖ తరుపున పలు సేవలందిస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వ వివక్షకు ముగింపు పలికి, గ్రామీణ తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌లను తక్షణం పరిష్కరించాలని భారత గ్రామీణ తపాలా సిబ్బంది యూనియన్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, తన్వీర్‌హమ్మద్ డిమాండ్ చేశారు. నెక్కొండ పోస్టాఫీసు ఎదుట గ్రామీణ తపాలా సిబ్బంది సమ్మెపై డివిజన్ స్థాయిలో అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చినట్లు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎనిమిది గంటల పనితోపాటు పెన్షన్ సహా అన్ని ప్రయోజనాలను తక్షణం మంజూరు చేయాలని, రెగ్యూలర్ ఉద్యోగులకు ఇచ్చినట్లు వెయిటేజి, ఇంక్రిమెంట్స్, సీనియర్స్ బంచింగ్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, తన్వీర్‌హమ్మద్, శ్రావణ్‌కుమార్, భానుప్రకాష్, కత్తి సుజాత, విజయ్‌కుమార్, సాంబరెడ్డి, వీరభద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకం పేదలకు వరం

నవతెలంగాణ-చెన్నారావుపేట



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం నిరుపేద కుటుంబాలకు ఓ వరమని కాంగ్రెస్ యువజన నాయకుడు బొమ్మర సతీష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే మహాలక్ష్మి కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వట్టే తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ కాసాని రమేష్, అందే వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను ఆదుకుంటామనడం హర్షణీయం

నవతెలంగాణ-మట్టెవాడ



తెలంగాణ రాష్ట్ర ఉద్య మంలో పాల్గొన్న ఉద్యమకా రు లను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభు త్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని అమలు జరుపుతామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం ఎంతో హర్షణీయమని వరంగల్ జిల్లా ఉద్యమకాల సంఘం కన్వీనర్ మరుపల్ల రవిఅన్నారు. సోమవారం ఉర్సులో కన్వీనర్ మరుపల్ల రవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అనేకమంది ఉద్యమకారులు తమ కుటుంబాన్ని తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమంలో పాల్గొన్న వారి జీవన పరిస్థితులు ఘోరంగా ఉన్నాయని ఆర్థికంగా చితికిపోయినారని నేడు చాలాఇబ్బందులు పడుచున్నారన్నారు. ఉద్యమంలో పాల్గొన్నవారి వివరాలను పోలీస్ శాఖ ద్వారా సేకరించి ఉ ద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తారని సమావేశం ఆశాభవం వ్యక్తం చేసింది. ఈ సమావేశంలో ఉద్యమకారుల సంఘం బాధ్యులు ఎలగం సత్యనారాయణ, శంకేశి లింగమూర్తి, దిండిగాల సోమేశ్వర్, మెంతుల యాదగిరి, బత్తుల కుమార్, సోమ మధుకర్ లు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు హెచ్ఎం రాపాక సదానందం తెలిపారు. ఆర్‌బిఎస్‌కే కార్యక్రమంలో భాగంగా శనివారం పాఠశాలలో చదువుతున్న 28 మంది విద్యార్థులకు డాక్టర్ల బృందం ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం సదానందం మాట్లాడుతూ విద్యార్థులు మానసిక, శారీరక ఒత్తిడికి లోను కాకుండా వైద్యులు డాక్టర్ సుప్రజా, డాక్టర్ లావణ్య, ఏఎన్ఎం గ్రేసమ్మలు ఆరోగ్య, కంటి, దంత ఆరోగ్యపరీక్షలు నిర్విహించి ఆరోగ్యంగా మానసికంగా ధృఢంగా ఉండేందుకు విద్యార్థులకు తగు సూచనలు చేస్తూ కౌన్సిలింగ్ నిర్వహించినట్లు హెచ్ఎం సదానందం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాటిపాముల రమేష్, రమగారావు, అనిల్ కుమార్, శ్రీనివాస్ అశోక్, మదన్, కుమారస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే పంచాలి



నవతెలంగాణ-సుబేదారి

హన్మకొండలోని అంబేద్కర్‌నగర్, జితేందర్ సింగ్ నగర్‌లో గత ఏడేళ్ల క్రితం నిర్మించిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను స్థానికంగా గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ హన్మకొండ కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం హన్మకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్ కు పలు డిమాండలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బస్తి కమిటీ అధ్యక్షులు ఎర్ర చంద్రమౌళి మాట్లాడారు. గత ప్రభుత్వం ఈరోజు రేపు అంటూ కాలయాపన చేసి, పేదల నోట్లో మట్టి కొట్టిందని విమర్శించారు. 2018నాటికే నిర్మాణం పూర్తి అయినప్పటికీ పేదలకు పంపిణీ చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఓరుగంటి స్వామి,సుధాకర్, ప్రకాష్, గణపతి, రమేష్, కష్ణ, సౌరం రఘు, రూప, శిల్ప, సరోజన, మామిడిపెల్లి లక్ష్మి, మాలోత్ కవిత, నల్లా వణమ్మ, ఓర్సు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కలిసిన ప్రెస్‌క్లబ్ సభ్యులు



నవతెలంగాణ-హన్మకొండ

ఇటీవలవరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికైన నాయిని రాజేందర్ రెడ్డిని సోమవారం హన్మకొండలోని కాంప్ కార్యాలయంలో వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటి ఆధ్వర్యంలో కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కార్యదర్శి సదయ్య, కోశాధికారి అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం కుమార్, బొడిగె శీను సహాయ కార్యదర్శిలు సంపేట సుధాకర్, విష్ణు కార్యవర్గ సభ్యులు దిలీప్, శ్రీకాంత్, ఆంజనేయులు, రాజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కాజీపేట

శీతాకాల సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ డిసెంబర్ 18, 19 తేదీలలో నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి మాదిగ, మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉపేందర్‌మాదిగ అన్నారు. సోమవారం కాజీపేట మీడియా పాయింట్‌లోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ మాదిగల పట్ల చిత్తశుద్ధి ఉంటే శీతాకాల సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే ఎస్సీవర్గీకరణ బిల్లును ప్రవేశపెడతామని పదేళ్లు గడిచినా మోక్షం దక్కలేదన్నారు, హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో మాదిగల విశ్వరూప మహాసభలో ప్రధాని నరేంద్ర మోడీ కమిటీల పేరుతో మాదిగలను మోసం చేశారని, ఆ సభ మాదిగలసభ కాదని బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న సభ అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబు, జిల్లా అధ్యక్షులు యాకర్ల సాంబయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షులు రమేష్, నాయకులు మంద ఆరోగ్యం, సతీష్, మధుకర్, అబ్దుల్, నిరంజన్, రాజు, యాదయ్య, బాబు, ప్రవీణ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



నవతెలంగాణ-రాయపర్తి

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మతి చెందిన ఘటన ఆదివారం అర్ధరాత్రి మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై విజయ్‌కుమార్ కథనం మేరకు సంగెం మండలం ఎలుగూరు రంగంపేట శివారులోని బీకోజీనాయక్ తండాకు చెందిన బోడ తులసి రామ్ (41) మరో వ్యక్తి సనక జయంత్ (40) తొర్రూర్ నుండి వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి గుండా ద్విచక్ర వాహనంపై వరంగల్ వైపు వెళుతుండగా కిష్టాపురం క్రాస్ రోడ్ వద్ద కోదాడ నుండి సిమెంటు లోడుతో వరంగల్ వైపు వెళ్తున్న లారీని రోడ్డుపై నిలబడంతో ద్విచక్ర వాహనం లారీని వెనక నుండి ఢీకొట్టింది. దాంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మతి చెందిన్నట్లు వివరించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

లూయీ పాఠశాలలో అన్నదానం



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగరపాలక సంస్థ పరిధి 23వ డివిజన్ కొత్తవాడ లూయీ ఆదర్శ అంధుల పాఠశాలలో సోమవారం గుజ్జరి మహేష్ అధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఇంట్లో పండుగలు, జన్మదిన వేడుకలు, వివాహ మహోత్సవ కా ర్యక్రమాలు జరుపుకునే వారు తప్పకుండా అనాథపిల్లల సమక్షంలో వేడుకలు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని గుజ్జరి మహేష్,రాజేశ్, శ్రీ శాన్విత్, కియన్ష్‌లు పాల్గొన్నారు.

కోదండరామ్‌ను కలిసిన సంఘం నాయకులు



నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొ రేషన్ లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయా లని తెలంగాణ బహుజన మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం అధ్యక్షులు వక్కల రాణాసాగర్ ఆధ్వర్యం లో తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.తమ సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి సమస్యల ను పరిష్కారానికి కషి చేయాలని యూనియన్ నాయకులు కోరినామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుద్దాల కుమార్, యూజీన్, అరుణ్, ప్రసాద్, ప్రశాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బడి బయట పిల్లల సర్వే



నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రం వేలేరు లోని జడ్‌పిహెచ్‌ఎస్ వేలేర్ కాంప్లెక్స్ పరిధిలోని బడి బయట పిల్లల సర్వే వేలేర్ కాంప్లెక్స్ హెచ్‌ఎం జి.రాజన్న ఆధ్వర్యంలో సిఆర్పి మొగిలిచర్ల శ్రీనివాస్ సోమవారం సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజన్న, సిఆర్పి మొగిలిచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, ఎస్ఎస్ఏ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా విద్యాశాఖ సూచన మేరకు ఈ నెల 11 నుండి జనవరి 10 వ తేది వరకు సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లచే 6 నుంచి 14ఏళ్లు, 15-19ఏళ్ల బడిబయట పిల్లల సర్వే నిర్వహిస్తున్నామన్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు బడి బయట పిల్లలు లేకుండా కృషిచేసి మండలంలో 100 శాతం అక్షరాస్యత నమోదయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఎబ్బంది సాంబలక్ష్మి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కేయూలో డిటెన్షన్ పద్ధతిని ఎత్తివేయాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేయూలో డిటెన్షన్ విధానాన్ని అధికారులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ స్వేర్ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఎగ్జామినేషన్ బ్రాంచ్, కంట్రోలర్ గేటు ముందు విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిరణ్, చెట్టుపల్లి శివకుమార్, సిద్దు, అనుఫ్, రాజ్ కుమార్, వెంకటేష్, రఘురాం, రాకేష్, భారత్, వినీత్, ఉదయ్, కష్ణ, సాత్విక్, రాజేష్, సుఖేష్, నవీన్, సుఖేష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఉచిత వైద్యమే ప్రభుత్వ లక్ష్యం

- ఆరోగ్యశ్రీ చేయూత పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి




నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్ర ప్రజలందరికి ప్రభుత్వమే వైద్యం అందించాలన్న లక్ష్యంతో రాజీవ్‌ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తరిస్తూ ఒకొక్క కుటుంబానికి ఏడాదికి రూ. 10 లక్షల పరిమితితో రాజీవ్ ఆరోగ్యశ్రీ చేయూత పథకం అమలు చేస్తున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల గ్యారంటి హామీల్లో భాగంగా సోమవారం హన్మకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆరోగ్య చేయూత పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి ప్రభుత్వమే వైద్యం అందించాలన్న లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తరిస్తూ ఒకొక్క కుటుంబానికి ఏడాదికి రూ.10లక్షల పరిమితితో అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రారంభించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 10 లక్షలకు పెంచిందని ఈ పథకం ఈ నెల 9 నుండి అమల్లోకి వచ్చిందన్నారు. ఇప్పటిదాకా ఈ పథకం కింద ఒకొక్క కుటుంబానికి ఏడాదికి రూ.5 లక్షల వరకు పరిమితి ఉండేదని, ఇప్పుడు దీన్ని రెట్టింపు చేసామని, ఇప్పుడు ఈపథకం అన్ని ఆరోగ్యశ్రీ ఎన్‌ప్యానల్ ఆసుపత్రుల్లో తక్షణమే అమల్లోకి వస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఆకవరం శ్రీనివాస్ కుమార్, డిఎంహెచ్ఓ సాంబశివరావు, కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్ శ్రీ మాన్, రెడ్‌క్రాస్ రాష్ట్ర ఈసీమెంబర్ ఈవి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో 'మహాలక్ష్మి' ప్రారంభం

హనుమకొండ : కాంగ్రెస్ ఎన్నికల గ్యారంటి హామీల్లో భాగంగా సోమవారం మాహాలక్ష్మి పథకాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి హన్మకొండ బస్టాండ్ వద్ద జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిల బెట్టుకుందని అన్నారు. ఇచ్చిన మాటను నిలుపుకున్న కాంగ్రెస్ పార్టీని మహిళలు ఎప్పుడు మరవవద్దని అన్నారు.అణా పైసా ఖర్చు లేకుండా ఆర్టిసి బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికైనా ప్రయాణించడానికి వీలు కల్పించేదిమహాలక్ష్మి పథకం అని అన్నారు. బస్‌పాస్‌లతో ప్రయాణించే విద్యార్థినిలకు, ప్రైవేటు ప్రభుత్వ ఉద్యోగినిలకు ఈ పథకం చాల దోహదం చేస్తోంది. మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పతకాలను అమలు చేస్తోందని అలాగే కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీ స్కీమ్ లను వంద రోజులల్లో పూర్తి చేస్తామన్నారు. అన్నతరం ఎంఎల్ఏ నాయిని రాజేందర్‌రెడ్డి, మహిళా కార్యకర్తలతో బస్సులో కాజీపేట మరియు కాజీపేట నుండి వేయి స్థంబాల గుడి వరకు ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, ఆర్టిసి ఆర్ఎం శ్రీలత అధికారులు పాల్గొన్నారు.

మానవ హక్కుల దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

అందరికీ స్వేచ్ఛ, సమానత్వం న్యాయాన్ని పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగులో భాగంగా ఈరోజు ఆయన స్వగహంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ అవగాహన ప్రచార పోస్టర్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. పోస్టర్ విడుదల కార్యక్రమం ప్రగతి సేవా సమితి అభ్యుదయ సేవా సమితి సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మండల పరశురాములు, ప్రగతి సేవా సమితి కార్యక్రమ మేనేజర్ ఇక్బాల్ పాషా పాల్గొన్నారు.

హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.రాధాదేవి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హక్కులపై ప్రజలు ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.రాధాదేవి అన్నారు. మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని సోమవారం వరంగల్, జిల్లా న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి యం.సాయి కుమార్ వరంగల్ న్యాయ సేవాసదన్ బిల్డింగ్ లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధాన న్యాయమూర్తి హాజరై మాట్లాడుతూ మానవ హక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మానవుల మాన ప్రాణాలకు భరోసాకల్పించేవే మానవహక్కులు, మానవ హక్కులు మానవులందరి గౌరవాన్ని గుర్తించి రక్షించే ప్రమాణాలని తెలిపారు. ఇవి పుట్టుకతో ప్రతి వ్యక్తికి లభించే హక్కులు అని మానవ హక్కుల ఉల్లంఘనల ఫిర్యాదులను సత్వరం విచారించడానికి కోర్టులతో పాటు మనదేశంలో జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో మానవహక్కుల కమిషన్‌లు ఉన్నాయని తెలిపారు. మానవ హక్కులలో స్వేచ్ఛగా జీవించే హక్కు హింస నుండి స్వేచ్ఛ, అభిప్రాయ వ్యక్తీకరణ స్వేచ్ఛ, పని విద్య హక్కు మరెన్నో ఉన్నాయని, వివక్ష లేకుండా ప్రతి ఒక్కరూ ఈ హక్కులకు అర్హులు అని తెలిపారు. మానవ హక్కుల తో పాటు డిసెంబర్ 30న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు కేసులను పరిష్కరించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, మానవ హక్కుల జిల్లా ప్రెసిడెంట్ కొంగర అనిల్, రుద్రమదేవి మహిళా మండలి ప్రెసిడెంట్ ఎం.నీలాంబరి, అరుణ మరియు కమిటీ మెంబర్లు మరియు నవ్యశ్రీ మహిళా వెల్ఫేర్ కమిటీ సభ్యులు, న్యాయవాదులు, ఆదర్శ లా కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాయినికి సీపీఐ అభినందనలు



నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నా యిని రాజేందర్‌రెడ్డి కి సిపిఐ రాష్ట్ర, జిల్లానాయకులుఅభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి హనుమ కొండ విచ్చేసిన నాయిని రాజేం దర్ రెడ్డిని సోమవారం సిపిఐ నాయకులు హనుమకొండ లోని సర్క్యూట్ గెస్ట్ హౌస్‌లో కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, బోకే అం దజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో ప్రజాసమస్యల పరిష్కా రానికి చొరవ చూపాలని వారు కోరారు. ముఖ్యంగా నియోజకవర్గం పరిధి లో వేలాది మంది పేదలు ఇండ్లు,ఇండ్ల స్థలాలు రాక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు మల్లికార్జునస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే, మంత్రి





నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామి వారిని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ దర్శించుకున్నారు. వారికి దేవాలయ సంప్రదా యం ప్రకారం పూర్ణ కుంభ స్వాగతం పలికారు. తదుపరి శ్రీ స్వామి వారి దర్శనం చేయించి స్వామి వారి శేష వస్త్రములతో ఆశీర్వదించారు.


ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు,దేవాలయ ఉప ప్రధాన అర్చకులు పతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ,అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ, మధుశర్మ, నరేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఈవో

దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖని మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం అందజేశారు.

ఈ కార్యక్రమంలో మల్లికార్జున స్వామి దేవస్థానం కార్యనిర్వాణా అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, అర్చకులు పాతర్లపాటి నరేష్ శర్మ, గట్టు మల్లికార్జున స్వామి దేవస్థానం అర్చకులు తాటికొండ వినయ్ శర్మసిబ్బంది శ్రీకాంత్ పాల్గొన్నారు.

నాసాపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ-సుబేదారి

విద్యార్థులు చిన్న తనము నుండే సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలని కాకతీయ విశ్వ విద్యాలయం ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల అధ్యాప కులు, ఇస్రోలోకల్ డైరెక్టర్ డాక్టర్ జితేందర్ అన్నారు. శ్రీ చైతన్య టెక్నో స్కూ ల్ ఆధ్వర్యంలో నాసాపై నిర్వహించిన అవగాహన స దస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ జితేందర్ ఈ సంద ర్భంగా మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక విజ్ఞానం ప్రపంచ మానవాళికి ఎంతగానో దోహదప డుతుందని ముఖ్యంగా వ్యవసాయము, పారిశ్రామిక, వాతావరణం సమ తుల్యతను పెంపొందించడంలో విజ్ఞాన శాస్త్రం ఉపయోగపడుతుందని, విద్యార్థులు స్కూల్ స్థాయి నుండి అవగాహ న పెంపొందించుకుం టే ఆలోచన శక్తిని పెంపొందిం చుకోవ చ్చని ఆయన అన్నారు. టెక్నో స్కూల్ నుండి 20 మంది విద్యార్థులు నాసా సైన్స్ కార్యక్రమానికి ఎంపిక కావడం విద్యార్థులలో ఉన్న పట్టుదల, సైన్స్ పట్ల నమ్మకం విద్యార్థిని ధఢత్వంగా తయారు చేయడానికి దోదపడుతుందన్నారు. ప్రపంచవ్యా ప్తంగా వచ్చిన సాంకేతిక మార్పులు సైన్స్, టెక్నాలజీ రెండు సమాంతరంగా వినియోగించుకొని అంతరిక్షంలో జరుగుతున్న ముఖ్యంగా చంద్రమం డలంపై జరుగుతున్న పరిణామాలను పరిశోధన చేయడానికి ఇటీవల భారతదేశం విజయ వంతంగా నిర్వహించ గలిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో నాసా కు ఎంపికైన 20 మంది విద్యార్థులకు జితేందర్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో టెక్నో స్కూల్ ప్రిన్సిపల్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు గండ్ర పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును సోమవారం భూపాలపల్లి మాజీఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కలిసి సందర్శించి పరామర్శించారు. ఆరోగ్యపరిస్థితినితెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

పర్యావరణ రక్షణపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం కడిపికొండ నందు గల సెయింట్ జార్జ్ హై స్కూల్ నందు జన విజ్ఞాన వేదిక కాజీపేట మండల జనరల్ సెక్రటరీ పాల కుమారస్వామి ఆధ్వర్యంలో, పాఠశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ జయలక్ష్మి ఆర్కె బాలకష్ణ అధ్యక్షతన విద్యార్థులకు ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ పై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సభ్యులు ముప్పారపు నరేందర్ హాజరై మాట్లాడుతూ రోజురోజుకు పర్యావరణంలో మార్పులు వస్తున్నాయని, గత కాలానికి ప్రస్తుత కాలానికి ప్రకతిలో అనేక మార్పులు వచ్చాయన్నారు, ప్రస్తుతం ప్రజలు చేస్తున్న తప్పులు భవిష్యత్తు తరాలకు ఇబ్బందులుగా మారుతాయని, జీవన విధానం ప్రకతి పరంగా ఉండాలని తెలిపారు, ప్రకతిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నారు, యునైటెడ్ ఫోరం ఫర్ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ ప్రెసిడెంట్ అండ్ డిఎఫ్ఓ పురుషోత్తం మాట్లాడుతూ రోజురోజుకు ప్రకతి వనరులు తగ్గిపోతున్నాయని, నీరు నేల వనాలు వన్యప్రాణులకు విద్యార్థులు ప్రకతిని కాపాడడంలో భాగస్వాములు కావాలన్నారు, పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించి, కాలుష్యాన్ని తగ్గించాలన్నారు, ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో శ్రవణ్ కుమార్, జగన్నాథ రెడ్డి, హేమలత, అధ్యాపక బందం విద్యార్థులు పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగదారులు ఈ- కేవైసీ తప్పనిసరి

నవతెలంగాణ-ఆత్మకూరు

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ కనెక్షన్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం మండలంలోని హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ తప్పక చేసుకోవాలని ఆత్మకూర్ హెచ్‌పిగ్యాస్ సంస్థ డిస్ట్రిబ్యూటర్ కుమ్మరి విజయ్‌కుమార్ వెల్లడించారు. ఇతరుల,మతుల పేరుతో గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్టు కేంద్రం గుర్తించిందని వాటన్నింటినీ సవరించాలని ఉద్దేశం తోనే ఈ కేవైసీ లో భాగంగా గ్యాస్ కనెక్షన్లను ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందించే రాయితీ కి ఈ-కేవైసీ ఎలాంటి సంబంధం లేదని ప్రవీణ్ స్పష్టం చేశారు. గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఆదార్ , గ్యాస్ పాస్‌బుక్‌లను గ్యాస్ ఏజెన్సీ వద్దకు వచ్చి ఈ కేవైసీ త్వరగా చేసుకోవాలని ఆయన కోరారు.

మొక్కులు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-గీసుకొండ

మండలంలోని కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలోలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రామప్పలోని శివునికి ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను చెల్లించుకున్న మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మ నపల్లి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు రుద్ర ప్రసాద్,మండల ప్రధాన కా ర్యదర్శి కూసం రమేష్ ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ రేవూరి హయాంలో పరకాల నియోజకవర్గం నర్సంపేట తరహాలో అభివద్ధి చెందుతుందని అన్నారు.

ఇనుప విద్యుత్ స్తంభం తొలగింపు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిలో నడిరోడ్డుపై ఉన్న ఐరన్ విద్యుత్ స్తంభాన్ని విద్యుత్‌శాఖ అధికారులు సోమవారం ఎట్టకేలకు తొలగించారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఎదురుగా ఉన్న ఐరన్ విద్యుత్ స్తంభం రోడ్డుకి అడ్డంగా ప్రమాదకరంగా ఉండడంతో విద్యుత్ శాఖ ఏడిఏ దేవేందర్ నాయక్, ఏఈ రాజకుమార్, లైన్ ఇన్స్పెక్టర్ దామోదర్, లైన్మెన్ సంతోష్, జేఎల్‌ఎం విష్ణు, విద్యుత్ సిబ్బందితో సోమవారం విద్యుత్ లైన్ మార్చి ఐరన్ స్తంభాన్ని గ్యాస్ కట్టర్ తో కట్ చేసి తొలగించారు. ఇదే తరహాలో రోడ్డు కడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి ప్రమాదాలను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తెలుగు వెలుగు జాతీయ అవార్డుల ప్రధానం

నవతెలంగాణ-సర్మెట్ట



కిషార్, అంబేద్కర్‌ల సామాజిక సేవను తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ వారు గుర్తించి అవార్డు అందజేసి సన్మానించారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా కష్టకాలంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా మహమ్మారితో పోరాడుతూ గ్రామ ప్రజలకు సేవలందించిన గ్రామపంచాయతీ సిబ్బందికి, ఆశా వర్కర్లకు, వారు చేసిన సేవను గుర్తించి నాకు తోచిన విధంగా అన్ని గ్రామ పంచాయతీల సిబ్బందిలను కలిసి వారికి అత్యవసర సరుకులు, కూరగాయలు గుడ్లు, పండ్లు, పప్పు దినుసులు, సహాయం చేసినట్లు వారు తెలిపారు. విజయవాడలో అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.

ఉచిత కరాటే శిక్షణ శిబిరం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



డివిజన్ కేంద్రంలో స్థానిక బాలికల పాఠశాలలో యందు డ్రంకెన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో బాలికలకు ఉచిత కరాటే శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు సీనియర్ కరాటే మాస్టర్ పెసరు సారయ్య తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను ఎదుర్కొనే విధంగా సెల్ఫ్ డిఫెన్స్, కటాస్, స్పారింగ్, జిమ్నాస్టిక్, ఇండియన్ స్టిక్, నాన్ చాక్ లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల బాల, బాలికలు 9866415312 నెంబరులో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు వంగ శ్రీనివాస్, గోనెల ఉపేందర్, పొదల రాజేష్, పొన్న శివ, రజాక్, తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- జనగామ కలెక్టర్ శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పర్యావరణ పరిరక్షణను అందరూ బాధ్యతగా స్వీకరించాలని, జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వివిధ సమస్యలపై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో కార్యాలయ ప్రాంగణంలో అధికారులకు, సిబ్బందికి జూట్ బ్యాగులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాను ప్లాస్టిక్ రహితంగానూ, పర్యావరణహితంగానూ మార్చేందుకు ప్రజలందరూ కంకణ బద్ధులై ఉందామని, చేతి సంచి వాడుదామన్నారు. ప్రజావాణిలో వివిధ శాఖలకు దాదాపు 25 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఆర్డీవోలు మురళీకృష్ణ, వి.రామూర్తి, జిల్లా అధికారులు, జిల్లా హరిత దళ సమన్వయకర్త గౌసియా, కలెక్టరేట్ పరిపాలనాధికారి రవీందర్ పాల్గొన్నారు.



సినీగేయ రచయిత 'సుద్దాల' పూజలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్ గ్రా మంలో కోలువైన భక్తుల కొంగు బంగారం శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్రస్వామిని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా మధు

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలో స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి సింగాపురం ఇందిరా ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన బొట్ల మధును నియమించినట్లు మండల యూత్ అధ్యక్షులు చిటకోరు సంపత్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కిసరా దిలీప్ రెడ్డి, మండలాధ్యక్షులు కొల్లూరి శివకుమార్, సాదం మనోహర్, అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ అనిల్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు రాజారవీందర్ రెడ్డి, గునిగంటి శేఖర్ పాల్గొన్నారు.



మృత దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ టీచర్ శేషత్వం ఆంజనేయులు సతీమణి, రిపోర్టర్‌గా పనిచేస్తున్న శేషత్వం ఆనంద్ తల్లి శేషత్వం అనసూయ సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ జిల్లా ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి నివాళులర్పించారు. వీరి వెంట సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రప్ప బాలరాజు, పీఏసీఎస్ చైర్మన్‌పూర్ణచందర్, మండలాధ్యక్షుడు దూడల కనకయ్య, తదితర నాయకులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ


నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్లలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పేరబోయిన సత్తయ్య కుటుంబాన్ని సోమవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధీకొండ రాజు, దామెర నాగరాజు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని రంగాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో కేసముద్రం ప్రముఖ వ్యాపారి గార్లపాటి ప్రమోద్ ప్రసన్న రోజా దంపతుల కుమార్తె ఈషా జన్మదినాన్ని విద్యార్థుల మధ్య జరుపుకున్నారు.జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రమోద్ దంపతులు రంగాపురం ప్రాథమికోన్నత పాఠశాలకు 18000 రూపాయల విలువైన హెచ్‌పి ప్రింటర్‌ను బహుకరించారు. ప్రమోద్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు శ్రద్ధగా చదివి అన్ని రంగాల్లో ముందుండాలని జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూజన్మదిన వేడుకలను విద్యార్థుల మధ్య జరుపుకోవడం అభినందించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనిల్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఓమ సంతోష్,రాజ్ కుమార్, అశోక్, సరిత పాల్గొన్నారు.



చిల్పూర్ గుట్టను అన్నివిధాలా అభివృద్ధి చేసుకుందాం

- కేజీబీవీ పాఠశాల సందర్శన - మెనూ పాటించాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ గుట్ట శ్రీబుగులు వెంకన్న ఆశీస్సులతో, ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచే అవకాశం వచ్చిందని, చిల్పూర్ గుట్టను అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కడియం శ్రీహరి తొలిసారిగా సోమవారం శ్రీ బుగులు వెంకన్న ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు, వేద పండితుల మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి గత ప్రభుత్వం రూపాయలు10 కోట్లు మంజూరు చేసిందని, పనులకు త్వరలోనే టెండర్లు పిలిచి ప్రారంభించుకుందామన్నారు.ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని 10 కోట్ల రూపాయలకు అదనంగా మరో 40 కోట్ల రూపాయల పనుల నివేదికను చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి ప్రస్తుత ప్రభుత్వంకు అదజేయనున్నట్లు పేర్కొన్నారు.ఏదేమైనా పవిత్రమైన క్షేత్రంగా విరాజిల్లుతున్న ఆలయాన్ని అన్ని రకాలుగా గొప్ప చేసుకుందామని, భక్తులకు సౌకర్యాలతో పాటుగా, టూరిస్ట్ ప్రదేశంగా ఏర్పాటు చేస్తానని, ప్రభుత్వ సహకారమే గాకుండా, దాతల సహకారం ఎంతో అవసరమని, సుప్రసిద్ధంగా తీర్చిదిద్దుకుందామన్నారు. అనంతరం మండలంలోని రాజవరం సమీపంలోని కస్తుర్బాగాంధీ బాలికల పాఠశాల ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు కొద్దిసేపు పాఠాలు బోధించారు. మెనూ సరిగ్గా అందడం లేదని తెలుసుకుని, సంబధిత జిల్లా అధికారులతో మాట్లాడి మెనూ గమనించాలని సరైన మెనూ అందకపోవడమేంటని, నిర్లక్ష్యం పనికిరాదని, త్వరితగతిన సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించారు. పాఠశాలకు కావల్సిన మౌళిక సదుపాయాలను తక్షణమే ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూస్తానని, ఏ ఇబ్బంది తలెత్తినా.. తనను సంప్రదించాలని కడియం శ్రీహరి సూచించారు.





జీపీ సిబ్బంది పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- జీపీ జేఏసీ జిల్లా చైర్మన్ రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు సమ్మె కాలపు పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జేఏసీ జిల్లా చైర్మన్ రాపర్తి రాజు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జనగామ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సూపరింటెండెంట్ మన్సూర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ జనగామ జిల్లాలో 14 వందల మంది గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. నెలల తరబడి వేతనాలు అందక సమ్మె కాలపు పెండింగ్ వేతనాలు సకాలంలో ఇవ్వకపోవడంతో గ్రామపంచాయతీ సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె కాలంలో గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెకు కాంగ్రెస్ మద్దతు తెలిపిందని అసెంబ్లీలో పంచాయతీ కార్మికుల సమ్మె డిమాండ్లను పరిష్కరించాలని 21 మంది ఎమ్మెల్యేలు అధికార ప్రతిపక్షాలకు చెందినవారు మాట్లాడారని గుర్తు చేశారు. నూతనంగా కొలువు దీరిన కొత్త ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అట్టడుగు వర్గాల చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కోరారు. కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయాలని ప్రమాద బీమా సౌకర్యాన్ని 10 లక్షల రూపాయలకు పెంచాలని అన్నారు. గత సమ్మె కాలపు న్యాయమైన డిమాండ్లను ఈ ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బత్తిని వెంకన్న, నారోజు రామచంద్రం, జిల్లా నాయకులు యాకూబ్, ఎస్.కృష్ణమూర్తి, జె.రాజకొమురయ్య, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పర్యటనకు అందుబాటులో లేని ఆలయ ఈవో..!

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పర్యటనకు దూరం..?
- ఆలయ అర్చకులే స్వాగతించారు
- ఎమ్మెల్యే పర్యటన ఉన్నప్పటికీ ఈవో ఎందుకు రానట్లు..?

నవతెలంగాణ-పాలకుర్తి

అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేసేందుకు వచ్చిన సమయంలో స్వాగతించాల్సిన ఆలయ ఈవో అందుబాటులో లేకపోవడంపై ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుచున్నాయి. కాంగ్రెస్ తరఫున పాలకుర్తి నియోజకవర్గంలో విజయం సాధించిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధికారికంగా పాలకుర్తి మండల కేంద్రంలో ఆదివారం పర్యటించారు. పర్యటన సందర్భంగా శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోఎమ్మెల్యే యశస్విని రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికారికంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని స్వాగతించి అధికారికంగా పట్టు వస్త్రాలు సమర్పించాల్సిన ఈవో అందుబాటులో లేకపోవడంతో అర్చకులు వేదమంత్రాలతో ఆలయంలోని గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులే ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వేద మంత్రాలతో పట్టు వస్త్రాలు సమర్పించారు. గతంలో సెలవు దినాలు ఉన్నప్పటికీ ఈవో ఆలయంలో అందుబాటులో ఉండేవారు. అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యే పర్యటన ఉందని తెలిసినప్పటికీ ఈవో ఆలయానికి రాకపోవడం పట్ల ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుచున్నాయి. ఎమ్మెల్యే ఆలయానికి వస్తుందని తెలిసి ఈవో ఎందుకు అందుబాటులో లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆలయ పర్యటన సందర్భంగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శలు ఉన్నాయి. ఎమ్మెల్యే పర్యటనకు ఈవో అందుబాటులో లేకపోవడం పట్ల ఏలాంటి చర్యలు ఉంటాయో వేచి చూడాలి.



హిందీ భాషలో విద్యార్థులను తీర్చిదిద్దాలి

- కల్వల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు మూడు మండలాలకు సంబంధించిన హిందీ పండితుల కాంప్లెక్స్ సమావేశం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కల్వల యందు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ గౌడ్ మాట్లాడుతూ హిందీ సులభమైన భాష సులభంగా పాసు కావచ్చును, కానీ 10/10 మార్క్స్ తెచ్చుకోవడం కష్టతరం కావున ప్రతి హిందీ ఉపాధ్యాయుడు ఆరవ తరగతి నుంచి హిందీ పట్ల విద్యార్థులకు ఆసక్తిని పెంపొందించాలని కోరారు. పాఠశాలలో జరుగుతున్నటువంటి ఉన్నతివంటి కార్యక్రమంలో ఉండే అంశాలను ఈ కాంప్లెక్స్ సముదాయం ద్వారా అవగాహన చేసుకోవాలని కోరారు. ప్రతి హిందీ ఉపాధ్యాయుడు ఈ సమావేశం ద్వారా అర్థం చేసు కోవాలని, హిందీ సబ్జెక్టు బోధనలో గాని, రిపోర్టులు రాయడంలో గాని ఏలాంటి సందేహాలు ఉన్నప్పటికీ చర్చించుకుని పరిష్కార మార్గాన్ని కనుగొనాలని కోరారు. విద్యార్థులను మంచి గ్రేడ్స్, హిందీ భాషలో సాధించేటట్టుగా కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశీలకుడు ఎస్కే గౌస్ పాషా, రాష్ట్ర రిసోర్స్ గ్రూప్ సభ్యుడు మహమ్మద్ అబ్దుల్ నబీ పాల్గొని పలు సూచనలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు సంబంధించినటువంటి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలకు సంబంధించినటువంటి హిందీ పండితులు 30 మంది పాల్గొన్నారు.

సోమన్న ఆలయానికి భక్తుల రద్దీ

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఆలయానికి మహిళలు భారీ సంఖ్యలో కుటుంబ సమేతంగా తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో చండిక అమ్మవారి ఆలయంలో చండికాసమేత శ్రీ సోమేశ్వర స్వామి వారికి మాస కళ్యాణం వైభవంగా నిర్వహించారు. మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. ఈ కల్యాణోత్సవంలో భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన తహసీల్దార్

నవతెలంగాణ-గూడూరు



మహబూబాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్‌ను గూడూరు తహసీల్దార్ ఎమ్.అశోక్ కుమార్ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేయాలి

- ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు విమల

నవతెలంగాణ-తొర్రూరు



పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నూతన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి చేయాలని ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల అన్నారు. కాంగ్రెస్ తరపున పాలకుర్తి ఎమ్మెల్యేగా బరిలో నిలిచి భారీ మెజారిటీతో గెలుపొందిన మామిడాల యశస్విని రెడ్డిని ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ధర్మ శ్రీచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను విమల ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వివరించారు. సేవా కార్యక్రమాలకు తన సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా విమల మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు మంచి తీర్పు ఇచ్చారన్నారు.యశస్వినిరెడ్డి అత్తామామలు అనుమాండ్లఝాన్సీరెడ్డి, డాక్టర్ రాజేందర్ రెడ్డిలు ఈ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. వారి సేవా పరంపరను యశస్విని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ధరావత్ లోకేష్, అధ్యక్షులు విశ్వనాథ్,సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలను కలిసిన వడ్లమూడి సురేష్

నవతెలంగాణ-బయ్యారం



కాంగ్రెస్ పార్టీ నూతన ఎమ్మెల్యేలను సోమవారం మండల కేంద్రానికి చెందిన సత్యుపల్లి ఇన్చార్జి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వడ్లమూడి సురేష్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేకు బ్రాహ్మణ సంఘం శుభాకాంక్షలు

నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు శాసన సభ్యులుగా గెలుపొందిన కోరం కనకయ్య గెలుపుని ఆకాంక్షిస్తూ సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డిని సోమవారం మండల నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయి బ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు దేశాయి రాము, ఉపాధ్యక్షులు ఆలేటి గణేష్, ప్రధాన కార్యదర్శి ఆదిమూల ఇంద్రయ్య, కోశాధికారి దాసరి సతీష్, ప్రచార కార్యదర్శి దాసరి యాకయ్య, నరేష్, శ్రీను,వినయ్, వెంకటేశ్వర్లు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



పురోహితుడికి తెలుగు వెలుగు పురస్కారం

నవతెలంగాణ-బయ్యారం

తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ సాంస్కృతిక సంగీత సాహిత్య నృత్య సమ్మేళనం-2023 విభాగంలో మండల కేంద్రంలోని కోదండరామస్వామి ఆలయ పూజారి పదిలోజు వీరబ్రహ్మ చార్యులు జాతీయ మహానంది పురస్కారాన్ని చందు సాంబశివ రావు, ద్వారక తిరుమల రావు, ఆచార్య బ్రహ్మ శ్రీ మానేపల్లి సుబ్రమణ్యం చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12 యేళ్ళుగా బయ్యారం మండల కేంద్రంలో పురోహితుడుగా సేవలందిస్తున్న తనను గుర్తించి తనకు జాతీయ అవార్డు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అవార్డుకు ఎంపిక చేసినందుకు జాతీయ స్వచ్ఛంద సేవ సంస్థ వారికి పవిత్రమైన విద్య నేర్పిన గురువుకి ఎప్పటికి రుణపడి ఉంటానని అన్నారు. అలాగే తనను ప్రోత్సహిస్తూ తనకు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యులందరికీ ధన్యవాదములు తెలిపారు.

ఎమ్మెల్యే మురళి నాయక్‌తోనే అభివృద్ధి

- కొంపల్లి శ్రీశైలం యాదవ్

నవతెలంగాణ-నెల్లికుదురు



మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్‌తోనే సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొంపల్లి శ్రీశైలం యాదవ్, వెన్నం క్రాంతి రెడ్డిఅన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మహబూబాబాద్‌లో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పేది లేదన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాకపోతే కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రజల గోసా చూడలేక వెంటనే తెలంగాణ ఇవ్వాలని తక్షణమే తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని ఇచ్చిన తెలంగాణ రుణం తీర్చుకోవడం కోసమే కాంగ్రెస్ అధికా రంలోకి రావడానికి అందరూ కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ యూత్ అధ్యక్షులు దొంతుల శ్రీకాంత్ యాదవ్, వెన్నం క్రాంతి రెడ్డి, పాషా, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

4

మహబూబాబాద్

మంగళవారం | డిసెంబర్ 12, 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యేకు సీపీఎం అభినందనలు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రమాణ స్వీకారం అనంతరం మహబూబాబాద్‌కు విచ్చేసిన డాక్టర్ భూక్య మురళి నాయక్‌ను సీపీఎం నాయకులు కలిసి అభినందనలు తెలిపారు.సోమవారం సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ సాధ్వరంలోని సీపీఎం బృందం మానుకోటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ భూక్య మురళి నాయక్, భూక్య ఉమాను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ నియోజకవర్గ భౌగోళిక పరిస్థితులు సమస్యలు పరిష్కార మార్గాలు తక్షణ పరిష్కారాలు పై చర్చించారు. దళిత గిరిజన పేద మహిళలు ఎదు ర్కొంటున్న సమస్యలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సుర్ణపు సోమయ్య, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, బానోత్ సీతారాం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసిన కమిషనర్

నవతెలంగాణ-తొర్రూరు



పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారిగా తొర్రూరు వచ్చిన సందర్భంగా సోమవారం తొర్రూరు మున్సిపల్ కమిషనర్ పుష్పాల సరస్వతి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ త్వరలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొంటామని, అందరినీ పరిచయం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు మండల వెంకన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

ఢిల్లీలో రైతాంగ ఉద్యమ సందర్భంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల వెంకన్న మాట్లాడుతూ మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం తీసుకురావాలని, పంటల బీమా, రైతు నాయకుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, రైతాంగ ఉద్యమం సందర్భంగా మరణించిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం అందజేయాలని, నూతన విద్యుత్ విధానాన్ని వెనుకకు తీసుకోవాలని, లకింపూర్ కేరి హత్యాకాండకు బాధ్యులైన అజయ్ మిశ్రా అసిస్ మిశ్రాలపై చర్యలు తీసుకోవాలని, రైతాంగ ఉద్యమం సందర్భంగా చేసిన డిమాండ్లను మోడీ ప్రభుత్వం అమలు చేస్తామని ఆమోదించి రాతపూర్వకంగా ఇచ్చిన హామీని రెండు సంవత్సరాలు దాటిపోయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. మోడీ ఇచ్చిన హామీలను బుట్ట దాఖలు చేశాడు అని విమర్శించారు. తిరిగి రైతాంగం పై మరోసారి నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ చర్యలు దుర్మార్గమైనవి, కక్షపూరితమైనవి, ఇలాంటి చర్యలను మోడీ ప్రభుత్వం మానుకోవాలని తక్షణం రైతాంగానికి ఇచ్చిన హామీలను తాత్సారం చేయకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్కేఎం సమన్వయ కమిటీ నాయకులు, సిపిఎం నాయకులు గునిగంటి రాజన్న, నందగిరి వెంకటేశ్వర్లు,గుజ్జుదేవేందర్,జడ సత్యనారాయణ,చింతకుంట్ల వెంకన్న, ఉమ్మగాని సత్యనారాయణ, ముంజంపల్లి వీరన్న, నల్లు సుధాకర్, జి.సక్రు, ఈడుగుల లింగన్న, ఆలకుంట్లసాయిలు తదితరులు పాల్గొన్నారు.



నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-బయ్యారం

ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల వరి, మిర్చి, మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, మండల కార్యదర్శి నంబూరు మధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వెంకన్న అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో ఈ ఖరీఫ్ సీజన్లో ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 20 రోజుల క్రితం వరకు ఆయకట్టు చివరి భూములకు సరిగ్గా నీరు అందక పోవడం, మరోవైపు వర్షాల జాడ లేక పోవడంతో అనేక మంది రైతులు వేలాది ఎకరాల పంటను నిలువునా వదిలేశారని తెలిపారు. ఇప్పుడు అకాలంగా తుఫాను వచ్చి చేతికి అందివచ్చిన పంటను నేలపాలు చేసిందని, ఈ విధంగా వరి రైతులు రెండు విధాలుగా నష్టపోయారన్నారు. ఇక మిర్చి రైతుల పరిస్థితి మరింత అధ్వానంగా ఉందని తెలిపారు. ఈ సంవత్సరం ఎన్నడూ రాని బొబ్బరోగంతో తోటలు బాగా దెబ్బతినగా వాటిని రక్షించుకోవడం కోసం రైతులు లక్షలాది రూపాయలు వెచ్చించారన్నారు. కాస్తో కూస్తో కాపుకు వచ్చిన మిరప చేన్లు ఈ అకాల వర్షానికి నేలమట్టం అయ్యి రైతులకు కన్నీరే మిగిల్చిందన్నారు. అదే విధంగా మొక్కజొన్న చేలన్నీ నేల వాలిపోయాయని పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే సంబంధిత అధికారుల చేత పంట సర్వే జరిపించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ అనేక వాగ్దానాలు చేసిందని వాటిని అమలు చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా సమస్యల కోసం సీపీఎం ఎప్పుడూ ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు.ఈసమావేశంలో ఆనందరావు, చంటి, విజయ, యాకూబ్, జుజ్జూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భరత్ చందర్ రెడ్డికి ఎమ్మెల్సీ ఇవ్వాలి

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-బయ్యారం

కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 60 సంవత్సరాల నుండి కాంగ్రెస్‌కి విధేయులుగా జెన్నారెడ్డి జనార్ధన్ రెడ్డి కుటుంబం పార్టీకి సేవచేశారని, జెన్నారెడ్డి జనార్ధన్ రెడ్డి 4 సార్లు మహబూబాబాద్ నియోజకవర్గం శాసన సభ్యులుగా వరంగల్ పార్లమెంట్ సభ్యులుగా, రామసహాయం సురేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన కుటుంబం జెన్నారెడ్డి కుటుంబమని ఆయన వారసత్వాన్ని పునికి పుచ్చుకొని వారి తనయుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి గత పది సంవత్సరాల నుండి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా కాంగ్రెస్‌ని జిల్లా పరిధిలో బలోపేతం చేస్తూ వారి ఆస్తులని కరగదీసుకుంటూ పార్టీకి విధేయులుగా కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలబడి ఎన్నో ఆటుపోటులు తట్టుకొని కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పని చేశారన్నారు. జిల్లా పరిధిలో గల 5 నియోజకవర్గాలు, మహబూబాబాద్, డోర్నకల్, ములుగు, ఇల్లందు, పాలకుర్తి, కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల అభ్యర్థులని గెలిపించిన ఘనత ఆయనకే దక్కింది కావున జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి పార్టీకి చేసిన సేవల్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డికు ఎమ్మెల్సీ పదవిని కేటాయించాలని కోరారు.

వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



వీఆర్ఏ జేఏసీ తొర్రూర్ డివిజన్ నాయకులు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వారి సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు.గత 5 నెలల నుండి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖలలో పనిచేస్తున్నామని, పని చేస్తున్న 23వేల మంది వీఆర్ఏలకు ఐడీలు లేకపోవడం, అలాగే జీతాలు రాక చాలా ఇబ్బందిపడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులతో అనేక మంది వీఆర్ఏలు మరణించారన్నారు. ఈ విషయాలన్నింటినీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ తరపున విన్నవించాలని వారు యశస్విని రెడ్డిని కోరారు. వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ దూగుంట్ల శ్రీనివాసరావు, ఉపేంద్ర, నవీన్, మురళి, ప్రభాకర్, వీఆర్ఏలు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని మెడికల్ హబ్‌గా మారుస్తా..!

- రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాలు ప్రారంభం
- డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గాన్ని మెడికల్ హబ్‌గా మార్చి విద్యావంతునిగా డాక్టర్‌గా విద్య వైద్యం అందుబాటులో ఉంచడమే లక్ష్యమే ప్రధానంగా పనిచేస్తానని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ అన్నారు. మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం, స్థానిక బస్టాండ్‌లో మహాలక్ష్మి పథకాన్ని రామచంద్రనాయక్ ప్రారంభించారు. మరిపెడ పట్టణ కేంద్రంలో ఇటీవల కాలంలో వంద పడకల ఆసుపత్రి మంజూరు కాగా దాని పూర్వపరాలుసమీక్షించుకొని త్వరలోనే పనులు ప్రారంభించుకుందామన్నారు. ఎమ్మెల్యే నే కాకుండా నేను, నా సతీమణి ఇద్దరము డాక్టర్లమే కనుక మా సేవలను వైద్య విధాన పరిషత్ ఉపయోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. నియోజకవర్గంలో ఆరు ప్రాథమిక కేంద్రాలు ఉన్నాయని సిబ్బంది కొరత లేకుండా చూసుకొని ప్రజలకు వైద్యం అందించాలని కోరారు. రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం అమలులో ఉండగా కెసిఆర్ ప్రభుత్వం దానిని పక్కన పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో నూతనంగా ఏర్పడిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కావడం 6 గ్యారంటీలో మేనిఫెస్టోలో పెట్టి వాటి అమలుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అంతేగాక అనేకమంది పేదలు వైద్యంతో ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల నేపథ్యంలో వారందరికీ పది లక్షల రూపాయలు ఆరోగ్యశ్రీ పథకం కింద అమలకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. మిగిలిన



కొన్ని గ్యారంటీ పథకాలను 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

డాక్టర్ రవి నాయక్‌ను మరిపెడకు రప్పిస్తాం...

గతంలో మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసిన డాక్టర్ గుగులోతు రవి నాయక్ మళ్లీ మరిపెడకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. నార్మల్ డెలివరీ చేయడంలోనే జిల్లాలో అగ్రభాగాన ఉన్న రవి నాయక్ కొన్ని అనివార్య కారణాలవల్ల ఇబ్బందులు ఎదుర్కొని ఇక్కడి నుండి వేరే చోట డ్యూటీ చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. డాక్టర్ రవిని మళ్ళీ రప్పించే విధంగా జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.అంబరీష, ఉప జిల్లా అధికారి జి.మురళీధర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, జిల్లా నాయకులు గంధసిరి అంబరీష, అఫ్జల్ పాషా, అప్సర్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ సభకు భారీగా తరలి వచ్చిన కార్యకర్తలు

డోర్నకల్ నియోజకవర్గానికి నూతనంగా ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారిగా డోర్నకల్ నియోజకవర్గానికి వచ్చేస్తున్న సందర్భంగా మరిపెడలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. సోమవారం ఉదయం పెదమప్పారం నుండి ప్రారంభమైన ఎమ్మెల్యే ర్యాలీ దంతాలపల్లి, నరసింహులపేట,పెద్ద నాగారం, ఆనేపురం స్టేజి, నుండి సాయంత్రం నాలుగు ఇంటికి మరిపెడ చేరుకుంది. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర భారీ గజమాలను క్రేన్ సహాయంతో వేశారు. అనంతరం స్థానిక లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్‌లో విజయోత్సవ సభ, ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఆయన సతీమణి డాక్టర్ ప్రమీలను ఘనంగా పూల బొకేలతో కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచందర్ మాట్లాడుతూ 2014లో ఓడిపోయిన నాకు 2018లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయగా సుమారు 72 వేల ఓట్లు వేసి మంచి గుర్తింపునిచ్చినట్లు పేర్కొన్నారు. నా వెంట ఉన్న కార్యకర్తలనుఎన్ని ఇబ్బందులు పెట్టిన నాకోసం కృషి చేసిన వారికి అండగా ఉంటామన్నారు. 40 సంవత్సరాలు పాలించిన రాక్షసిని అంతం చేసిన ప్రజలకు రుణపడి ఉంటాను కార్యకర్తలు కష్టం వస్తేనే ఫోన్ చేయాలని, విలువైన సమయంలో ఫోన్ కాల్ చేసి కాలాన్ని వృధా చేయవద్దని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి అధ్యక్షత వహించాగా జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, నూకల శ్రీ రంగారెడ్డి, ఒంటికొమ్ము అప్పారెడ్డి,బండి శ్రీనివాస్, అంబటి వీరభద్రం, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, జిల్లా నాయకులు గంధసిరి అంబరీష, అప్సర్ పాష, అఫ్జల్ పాషా, కాలం రవీందర్ రెడ్డి, నియోజవర్గం నుండి సుమారు 5వేల మంది కాంగ్రెస్ శ్రేణులు తరలి వచ్చారు.

కాంగ్రెస్ వైపు 'చైర్మన్'ల చూపు..?

- అవిశ్వాసం తప్పించుకునేందుకు ఎత్తుగడలు
- గోవాలో చర్చలు ఫలించని వైనం
- టిఆర్ఎస్ రియల్ టీం తర్జనభర్జన

నవతెలంగాణ-మహబూబాబాద్

అధికార పార్టీ అండదండలతో పదవులు దక్కించుకున్న చైర్మన్లు అవిశ్వాస గండాలను తప్పించుకోవడానికి తమ పదవులను కాపాడుకోవడానికి కాంగ్రెస్‌తో మంతనాలు నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.అధికార పార్టీ అండదండలతో అందిన కాడికి అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి నాలుగు రాళ్లు వెనకేసుకున్న టిఆర్ఎస్ అనుబంధ రియల్ ఎస్టేట్ వ్యాపారులు చైర్మన్లను ముందు పెట్టి కాంగ్రెస్‌లోకి జంపు కావడానికి వ్యూహరచన చేస్తున్నారు. జిల్లాలో ఉన్న వివిధ శాఖలకు చెందిన చైర్మన్లు వైస్ చైర్మన్లు తమ పాలకమండలి సభ్యులతో కలిసి చర్చోపచర్చలు నిర్వహిస్తున్నారు. కాలం కలిసి రాకపోతే తాడే పామే కరుస్తుంది అన్న చందంగా కనివిని ఎరుగని రీతిలో టిఆర్ఎస్ ఓటమి పాలు కావడంతో చైర్మన్లు దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు కాకముందు కాళ్లకు చెప్పు లేని వారు కూడా టిఆర్ఎస్ అండదండలతో కార్లలో షికార్లు కొడుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అడ్డదిడ్డంగా సంపాదించి అందిన కాడికి దండుకున్నారు. ఇప్పుడు తాము చేసిన అక్రమ వెంచర్లను అమ్ముకొని సొమ్ము చేసుకోవాలన్న తాము ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను దక్కించుకోవాలన్నా తాము ఆక్రమించిన చెరువు శిఖాలు, అసైన్డ్, అటవీ భూముల నువ్వు కాపాడుకోవాలంటే కచ్చితంగా అధికార పార్టీ అండదండలు ఉంటేనే తప్ప సాధ్యం కాదు అనేది జగ మెరిగిన సత్యం. ఈ క్రమంలో ఎలాగోలా తాము కండువా మార్చి అధికార పార్టీలో చేరిపోయి మళ్లీ తమ హవా కొనసాగించాలని రియల్ ఎస్టేట్ మాఫియా పన్నాగాలు పన్నుతుంది. ఈ క్రమంలో టిఆర్ఎస్ అనుబంధంగా ఉన్న అక్రమ రియల్ ఎస్టేట్ టీమ్‌ను కాంగ్రెస్‌లోకి చేర్చుకోనీయవద్దు అంటూ కాంగ్రెస్ శ్రేణులు కరాకండిగా చెబుతున్నాయి.

సహకార శాఖలో 18 పాలకమండలిలు

మహబూబాబాద్ జిల్లాలో సహకార శాఖలో 18 పిఎసిఎస్‌లు ఉన్నాయి. ఒక్కొక్క పిఎసిఎస్‌లో 13 మంది డైరెక్టర్లు ఉంటారు. ఈ పిఎసిఎస్‌ల పదవీకాలం 2025 ఫిబ్రవరితో ముగియనుంది. పిఎసిఎస్‌లో మూడు సంవత్సరాల తర్వాత అవిశ్వాసం పెట్టుకోవడానికి చట్టం అనుకూలంగా ఉంది. పిఎసిఎస్‌లో చైర్మన్, వైస్ చైర్మన్‌తో కలిపి 13 మంది డైరెక్టర్లు ఉంటారు. ఇందులో ఏడుగురు డైరెక్టర్లు సంతకాలు చేసి అవిశ్వాసానికి సిద్ధం కావచ్చు. ఈ క్రమంలో పిఎసిఎస్‌లోని డైరెక్టర్లు కొంతమంది తాము పార్టీ నుంచి అవిశ్వాసం పెట్టి చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా గెలవాలని ఉత్సాహం చూపుతున్నారు. ఇటీవల కొత్తగూడ మండలం పోగుల్లపల్లిలో అవిశ్వాస తీర్మానం పెట్టినప్పటికీ సక్సెస్ కాలేదు. అవిశ్వాస తీర్మానానికి సభ్యులు హాజరు కాకపోవడంతో పాత కమిటీనే కొనసాగుతుంది. ఈ క్రమంలో రైతు బంధు పంపిణీ ఎరువులు పంపిణీ రైతులకు రుణాల పంపిణీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పిఎసిసిలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. పిఎసిఎస్ కేంద్రంగా భారీగా డబ్బులు చేతులు మారుతున్నాయి. అందులో చాలామంది పర్సంటేజ్ దండుకుంటున్నారు.పిఎసిఎస్‌లో పదవులను అడ్డుపెట్టుకొని మెజార్టీగా కొంతమంది పిఎసిఎస్ చైర్మన్లు భారీగా రుణాలు పొందారు. ఇప్పుడు పదవులు ఊడిపోయినట్లయితే రుణాలు, అక్రమాల భాగోతం అంతా బట్టబయలయ్యే పరిస్థితి ఉంది.

మున్సిపల్ శాఖలో అవిశ్వాస గండం

మున్సిపల్ శాఖలో కూడా అవిశ్వాసగండం వెంటాడుతుంది. జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి.అన్ని మున్సిపాలిటీలు టిఆర్ఎస్ ఖాతాలోనే ఉన్నాయి. ఈ క్రమంలో మున్సిపాలిటీలోని కొంతమంది చైర్మన్, వైస్ చైర్మన్లు అవిశ్వాస గండం తప్పించుకోవడానికి అధికార పార్టీతో మంతనాలు నిర్వహిస్తున్నారు. మరికొంతమంది ఎన్నికల ముందు నుంచి కాంగ్రెస్ పార్టీ నేతలతో టచ్‌లో ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. తమకు టచ్‌లో ఉన్న పాలకమండలి పై అవిశ్వాసం పెట్టేది లేదని కాంగ్రెస్‌లో చర్చ జరుగుతుంది. కొన్నిచోట్ల చైర్మన్ పై మరికొన్ని చోట్ల వైస్ చైర్మన్ పై అవిశ్వాసం పెట్టాలని చర్చ జరుగుతుంది.

మార్కెట్ కమిటీలకు పదవి గండం

జిల్లాలో మార్కెట్ కమిటీలకు పదవి గండం పొంచి ఉన్నది గత ఏడాది క్రితమే ఏర్పడిన పాలకమండలి చైర్మన్లు, వైస్ చైర్మన్లు తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురవుతున్నారు. లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి తాము చైర్మన్‌గా వైస్ చైర్మన్‌గా నియామకం అయ్యామని, తీరా ఎన్నికల్లో టిఆర్ఎస్ ఓడిపోవడంతో తమ పరిస్థితి ఏంటి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొత్త ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కార్పొరేషన్ చైర్మన్‌లను రద్దు చేశారు.రేపో మాపో మార్కెట్ పాలకమండలీలను కూడా రద్దు చేసే పరిస్థితి లేకపోలేదు. కొంతమంది మార్కెట్ కమిటీలలో వ్యాపారాలు కలిగి ఉన్నారు. పదవులు పోతే తాము భవిష్యత్తు ఎలా ఉంటుందో ఏమోనని ఆవేదనకు గురవుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ చైర్మెన్ పదవులకు గండాలు పొంచి ఉన్నాయి.

టిఆర్ఎస్ రియల్ నాయకులు మాకొద్దు

రియల్ ఎస్టేట్ వ్యాపారంతో సంబంధం ఉన్న టిఆర్ఎస్ నాయకులు మాకు వద్దు అని కాంగ్రెస్ పెద్దలు కార్యకర్తలు, నాయకులు ఖరాకండిగా చెబుతున్నారు. ఇంతకాలం టిఆర్ఎస్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం మూలంగానే పార్టీ ఓటమికి గురైందని భావిస్తున్నారు. టిఆర్ఎస్‌లో ఉన్న రియల్ ఎస్టేట్, మట్టి, ఇసుక, గుట్కా, మట్కా, కాంట్రాక్టర్లు, ఫైనాన్స్ వ్యాపారుల మూలంగానే పార్టీ ఓటమిపాలైందని చర్చ జరుగుతుంది. అంతేగాక టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరినట్లయితే కాంగ్రెస్‌లో ఉన్న ప్రజా ప్రతినిధులను కూడా కలుషితం చేస్తారని తమ ఆధీనంలో తీసుకుంటారని కాంగ్రెస్ కార్యకర్తలకు తిప్పలు తప్పవని హెచ్చరిస్తున్నారు. మెజార్టీ నామినేటెడ్ పదవులకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లోచేరడానికి కబురు పంపినప్పటికీ కాంగ్రెస్ నుంచి ఏలాంటి సంకేతాలు రావడం లేదు. ఈ పరిణామం టిఆర్ఎస్‌లోని కొంతమంది నాయకులకు మింగుడు పడడం లేదు. ఏదైనాప్పటికీ టిఆర్ఎస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే టిఆర్ఎస్ నాయకులను చేర్చుకోవద్దని కాంగ్రెస్ శ్రేణులు పట్టుబడుతున్నాయి.

మంత్రి సీతక్కను కలిసిన బుడిగె సతీష్

నవతెలంగాణ-గూడూరు



హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ములుగు ఎమ్మెల్యే సీతక్కను సోమవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కాంగ్రెస్ నాయకుడు బుడిగె సతీష్ మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేయాలని, మహబూబాబాద్ జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని మటన్ షాప్ బజార్‌కు చెందిన కొండ శేఖర్ యువకుడు అనారోగ్యంతో బాధ పడుతుండగా పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ సోమవారం పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు. నాణ్యమైన వైద్యం చేయించుకొని తగిన విశ్రాంతి తీసుకోవాలని బాధితుడికి సూచించారు. బాధితుడిని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

నూతన ఎమ్మెల్యేని కలిసిన సర్పంచ్


నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



పాలకుర్తి నియోజకవర్గం నూతన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని మండలంలోని కొమ్మనపల్లి తండా సర్పంచ్ పాడియా రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో తీసుకపోవడానికి నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తండా ప్రజలు పాల్గొన్నారు.

పెద్దవంగర ఎంపీటీసీ రాజీనామా

నవతెలంగాణ-పెద్దవంగర



పెద్దవంగర ఎంపీటీసీ ఏదునూరి శ్రీనివాస్ సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతోనే ఆయన ఎంపీటీసీ పదవికి రాజీనామా చేసినట్లు తెలుస్తుంది. ఎంపీటీసీ శ్రీనివాస్ రాజీనామాను మహబూబాబాద్ జిల్లా జెడ్పీ సీఈవో రమాదేవి ఆమోదించినట్లు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

నేడు కాంగ్రెస్ అధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-గార్ల



మండల కేంద్రంలో కాంగ్రెస్ అధ్వర్యంలో నేడు జరిగే ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ధనియాకుల రామారావు సోమవారం ఒక ప్రకటనలో పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ప్రజా ప్రభుత్వంలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన కోరం కనకయ్య మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు విచ్చేసి మండల అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం పురవీధుల గుండా భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం కోరారు.

ఆన్లైన్లో పక్క సమాచారాన్ని అప్లోడ్ చేయండి

- మండల నోడల్ ఆఫీసర్ రాందాస్

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులతోపాటు విద్యార్థుల పక్కా సమా చారాన్ని యుడైస్ ప్లస్ సైట్లో అప్లోడ్ చేయాల ని మండల నోడల్ ఆఫీ సర్ రాందాస్ అన్నారు. మండల కేంద్రంలోని తె లంగాణ మోడల్ స్కూల్‌లో సోమవారం యు డేస్ ప్లస్ పై పాఠశాలల ప్రధానోపా ధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యు డైస్ ప్లస్ సైట్లో పాఠశాల ప్రొఫైల్, మౌలిక వసతులు, ఉపా ధ్యాయుల సమాచారంతోపాటు విద్యార్థుల యొక్క సమగ్ర సమాచారాన్ని పక్కా గా అప్లోడ్ చేయాలని తెలిపారు. ఆన్లైన్లో సమాచారం అప్లోడ్ ప్రక్రియను ఈ నెల 13 కల్లా పూర్తి చేసి సంబంధిత ఫార్మేట్ల పై కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల సంతకం చేసి ఎంఆర్సి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అనంతరం యుడైస్ ప్లస్ సైట్‌లో సమాచారాన్ని అప్లోడ్ చేసే ప్రక్రియ పై మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ మస్కపురి సుధాకర్ ప్రధానోపాధ్యాయులకు ఉపా ధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు ఏ.భాస్కర్ రావు, జె.కవిత, బి.కవిత, భాస్కరరావు, రవి పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను బడికి పంపాలి : హెచ్‌ఎం

నవతెలంగాణ-పెద్దవంగర

బడిఈడు పిల్లలను విధిగా బడికి పంపాలని కిష్టు తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంకెపల్లి ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం తండాలో సీఆర్పీ వేముల సంతోష్‌తో కలిసి బడిబయట పిల్లల సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 11 నుండి జనవరి 10 తేది వరకు ఈ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా చదివించాలన్నారు. విద్యతోనే ప్రజల్లో చైతన్యం వస్తుందన్నారు. బడి ఈడు పిల్లలను పనికి పంపించడం నేరమని తల్లిదండ్రులు వివరించారు.

ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసిన యూత్ నాయకులు

నవతెలంగాణ-పెద్దవంగర



పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్ ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్య భారతి జయంతి వేడుకలు

నవతెలంగాణ-పెద్దవంగర

జాతీయ వాది మహాకవి సుబ్రహ్మణ్య భారతి జయంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు మాతృభాష ప్రాముఖ్యతను వివరించారు.ఈసందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సదయ్య, ఉపాధ్యాయులు టకీం పాషా, అంజయ్య, యాకయ్య, వెంకన్న, షౌకత్ అలీ, విజయ్ కుమార్, గౌరీ శంకర్, సువర్ణ, కరుణ, హైమ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల మొక్కులు

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని శివాలయంలో నూట ఒక్క కొబ్బరికాయలను స్థానిక కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి ఆధ్వర్యంలో సోమవారం కొట్టడం జరిగింది. గత కొన్ని రోజుల క్రితం కాంగ్రెస్ అధికారంలోకి రావాలని మహబూబాబాద్ ఎమ్మెల్యేగా డాక్టర్ మురళి నాయక్ గెలవాలని గూడూరు శివాలయంలో మొక్కు కోవడం జరిగింది. శాసనసభ్యులు గెలిచిన అనంతరం సోమవారం మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏపూరు రవీందర్ రెడ్డి, ఎంపీటీసీల పురం ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేం వాసుదేవ రెడ్డి, వివిధ సంఘాల మండలాధ్యక్షులు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు యాకయ్య, మండల సమన్వయకర్త కన్నబోయిన వెంకన్న, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధికార ప్రతినిధిగా జి నిరంజన్‌చారి



నవతెలంగాణ - ములుగు

కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధికార ప్రతినిధిగా గుంటోజు నిరంజన్ చారి నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ నిరంజన్‌చారి పార్టీకి చేసిన సేవలను గుర్తించి పదవిని అప్పగించామని చెప్పారు. ములుగు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని, కార్యకర్తను నాయకులను కలుపుకొని పోవాలని సూచించారు. అనంతరం నిరంజన్‌చారి మాట్లాడుతూ పార్టీ నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరెడ్డి భగావన్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు బానోత్ రవిచందర్, పొడల ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.5,52000 ఆదాయం

- కాళేశ్వరం దేవస్థానం ఈఓ మహేష్



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం చివరి సోమవారం సుమారు 30,000మంది భక్తులు వచ్చి స్వామివార్లను దర్శించుకున్నారు. వివిధ పూజలు అభిషేకాలు, కుంకుమార్చనలు ,కాలసర్పదోష పూజ, తదితర పూజా కార్యక్రమాల ద్వారా సుమారు రూ.5,52000 ఆదాయం వచ్చినట్టు దేవస్థానం ఈవో మహేష్ తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాఅన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆయన తెలిపారు.

భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా..

- నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా
- ఇచ్చిన హామీలన్నింటినీ తప్పక అమలు చేస్తా
- గణపురం చెరువును టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేస్తాం
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు









నవతెలంగాణ-భూపాలపల్లి/గణపురం

భూపాలపల్లి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో నన్ను గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికీ రుణపడి ఉంటానని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యేగా శాసనసభ మందిరంలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొట్ట మొదటిసారిగా సోమవారం నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఉదయం హైదరాబాదు నుండి రోడ్డు మార్గాన బయలుదేరి వారి స్వగ్రామమైన గణపురం మండలం బుద్దారం గ్రామానికి చేరుకొని, గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విజయోత్సవ ర్యాలీ ప్రారంభం కాగా, అదే గ్రామానికి చెందిన లింగంపల్లి వేణు గోపాల్ రావు ఏర్పాటు చేసిన భారీ గజమాలను క్రేన్ సహాయంతో ఎమ్మెల్యే సత్యనారాయణ రావుకు వేశారు. అనంతరం భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానుల నడుమ విజయోత్సవ ర్యాలీ బుద్దారం, వెలుతుర్లపల్లి క్రాస్ రోడ్డు, గణపురం మండల కేంద్రం, బుర్రకాయలగూడెం, గాంధీనగర్, కర్కపల్లి, లక్ష్మారెడ్డిపల్లి, మొరంచపల్లి, చెల్పూర్, మంజూర్ నగర్, జయశంకర్ సార్ విగ్రహం, అంబేద్కర్ సెంటర్ మీదుగా భారత్ ఫంక్షన్ హాల్ వరకు విజయోత్సవ ర్యాలీ సాగింది. గణపురం మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ ర్యాలీ మధ్యలో గణపురం మండల కేంద్రం, చెల్పూర్ బస్టాండ్ సెంటర్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. ఎన్నికల్లో నాకు ఓటేసి అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపించిన నియోజకవర్గ ప్రజలందరికీ నా జీవితంలో రుణపడి ఉంటానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. కాకతీయులు నిర్మించిన గణపురం చెరువును టూరిజం స్పాట్ గా అభివద్ధి పరిచి, మండల కేంద్రంలో ప్రధాన రోడ్డు వెంట డివైడర్ ఏర్పాటుచేసి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తనని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలకు వారంలో ఒకరోజు బుధవారం రోజున ఉదయం నుండి రాత్రి వరకు క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటానని, నేరుగా కలిసి తమ సమస్యలు చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ భూపాలపల్లి నియోజకవర్గంలో తప్పక అమలు చేస్తానని అన్నారు. ఈ విజయోత్సవ ర్యాలీలో డిసిసి ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి పట్టణ, రూరల్ అధ్యక్షులు , ఇస్లావత్ దేవన్, సుంకరి రామచంద్రయ్య, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కటంగూరి రామ్ నర్సింహారెడ్డి, ఎస్ఎస్ఆర్ సంపత్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, వైయస్సార్టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గండ్ర సత్యనారాయణరెడ్డి, సూరినేని తిరుమల్ రావులతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ - ములుగు

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి ధరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణు గోపాల్తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తుపై అర్జీదారులు విన్నవించే సమస్యలను గురించి అధికారులు తెలుసుకుంటు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు. ఒకసారి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారులు మరోసారి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 14 దరఖాస్తులు వచ్చాయి. అందులో 9 రెవెన్యూ, 5 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆమె తెలిపారు. మేడారం జాతర-2024 సమీపిస్తున్నందున ప్రారంభించిన సివిల్ వర్క్స్ త్వరి తగతిన పూర్తి చేయాలని ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ అప్పయ్య, డీపీఓ వెంకయ్య, సీపీఓ పకాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, ఏటీడీవో దేశిరం, పశుసంవర్ధకశాఖ అధికారి విజయభాస్కర్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై అధికారి రాములు, సివిల్ సప్లై అధికారి అరవింద్‌రెడ్డి, జిల్లా విద్యుత్‌శాఖ అధికారి నాగేశ్వరరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కుమారస్వామి, సంబంధిత జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి నూతన కలెక్టర్ కార్యాలయంలోని నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 25 దరఖా స్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధా న్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశిం చారు. పెండింగ్ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబం ధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌ను విజయవంతం చేయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌ను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్ కోరారు సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన సన్నా హక సమావేశానికి జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి అధ్యక్షత వహించగా డీఈవో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... డిసెంబర్ చివరి వారంలో జరిగే జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ను విజయవంతం చేయాలని ప్రయివేట్ యాజమాన్యం నుండి కరస్పాండెంట్, డైరెక్టర్, ప్రిన్సిపాల్ ల నుండి సలహాలు , సూచనలు ఇవ్వాలని తెలిపారు. అలాగే ప్రతి స్కూల్ నుండి ప్రాజెక్టులు తయారీలో ముం దుండాలని, తప్పకుండా అన్ని పాఠశాలలు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో తప్పక పాల్గొనాలని తెలిపారు.ప్రైవేటు యాజమాన్యాల ట్రాస్మా అధ్యక్షులు సంపత్ మా ట్లాడుతూ జిల్లా ఏర్పడినప్పటి నుండి సైన్స్ ఫెయిర్‌ను విజయవంతం చేయుటలో ట్రాస్మా ముందుంటుందని తెలిపారు. ఈ సంవత్సరం జరిగే జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌ను కూడా విజయవంతం చేయడానికి పూర్తిస్థాయిలో సహాయ, సహకా రాలు అందిస్తామని తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి బి స్వామి మాట్లాడుతూ త్వరలో జరిగే సైన్స్ ఫెయిర్‌లో ప్రతి ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు తప్పక సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనాలని తెలిపారు. ప్రతి స్కూల్ నుండి ప్రాజెక్టులు అధిక సంఖ్యలో తయారుచేసి ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరి సంపత్‌రావు, ట్రెజరర్ శ్రీనివాసరావు, రాస్మా స్టేట్ అడ్వైజర్ శ్రీనివాస్‌రెడ్డి, గౌరవ సలహాదారుడు రాజ్ మహ్మద్, వివిధ మండలాల ఇన్‌చార్జిలు డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- ఉద్యాన శాఖ అధికారి డి రమేష్

నవతెలంగాణ-మహదేవపూర్

మిర్చి రైతులు దుక్కి నుండే సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మహాదేవ పూర్ డివిజన్ ఉద్యానశాఖ అధికారి డి రమేష్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని మిరపలో ఆశిస్తున్న తామర పురుగు ఉదతి, తెగులు పట్ల క్షేత్రస్థాయి సందర్శన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడారు. విత్తన శుద్ధి, మెటరైజియం రెండున్నర టన్నులు ఒక హెక్టార్‌కు, సుడోమోనాస్ ఫ్లోరిషన్స్ మొదలగు బ్యాక్టీరియల్ శిలేంద్ర నాశలను విధిగా వాడాలని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ నల్ల తామర పురుగు ఉధతి తగ్గిందని తెలిపారు. లేబుల్ గుర్తింపు పొందిన క్రిమి సంహారక మందులను వాడాలని అన్నారు. యాంత్రిక పద్ధతిలో హెక్టార్‌కు 65 నుండి 75 నీలిరంగు జిగురు పట్టలు పట్ట ఎత్తులో ఉంచాలన్నారు. జీవ నియంత్రణ పద్ధతులలో భాగంగా వేప సంబంధిత పదార్థాలు వేపగింజల కషాయం వేప పిండి గాని వేప నూనె గాని కానుగ నూనె గాని వ్యవసాయ అధికారుల సూచనలమేరకు పిచికారి చేయాలని చెప్పారు. వ్యవసాయశాఖ మండల అధికారి మహేష్, ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శ



నవతెలంగాణ-భూపాలపల్లి

ఇటీవలే కాలు జారిపడియశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను భూపాల పల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సోమవారం పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు

ఎమ్మెల్యే గండ్రను కలిసిన డీఎస్పీ రాములు



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి నియోజకవర్గంలో గెలుపొంది మొదటిసారి నియోజకవర్గం లోనికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును సోమ వారం భూపాలపల్లి డిఎస్‌పి రాములు, భూపాలపల్లి సీఐ రామ్ నరసిం హారెడ్డి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



వర్షానికి తడిసి మొలకెత్తిన ధాన్యం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఇటీవల కురిసిన వర్షాలకు కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడసి మొలకెత్తింది. పంటలు పొట్టకు రావడంతో రైతులు ధాన్యాన్ని కోసి కల్లాల్లో ఆరబోసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక రైతులు ఆరబోసిన ధాన్యాన్ని రాత్రి పగలు అన కుండా కావలి కాస్తున్నారు. ఇటీవల వచ్చిన తుఫాన్‌కు ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. అప్పటినుండి ధాన్యాన్ని తిరుగేస్తూనే ఉన్నారు. అయి నా ధాన్యం నిమ్ముగా ఉండడంతో మొలకలు వస్తున్నాయి. ఆరుగాలం కష్టపడి చేతికొచ్చిన పంట మొలకలు రావడంతో రైతుల కళ్ళల్లో కన్నీళ్లు తిరుగు తున్నా యి. ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

గండ్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ - ములుగు

ములుగు పట్టణ కేంద్రం ఎస్సీ కాలనీకి చెందిన ఐత రాజయ్య గత పది రోజుల క్రితం అనారోగ్య కారణంతో మతి చెందాడు. విషయం తెలుసుకున్న సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గండ్రకోట సుధీర్ యాదవ్ మానవతా దక్పథంతో స్పందించి బాధిత కుటుంబానికి చేయూతనందించారు. గండ్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మతుడు రాజయ్య కుటుం బానికి బియ్యం, వంట నూనె, పప్పు దినుసులు తదితర వంట సామాగ్రి అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కందికొండ కుమార్, చింతరాజు ,రంజిత్, అంజి సంపత్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన బీరెల్లి కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ -తాడ్వాయి

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అన సూయ (సీతక్క)ను మండలంలోని బీరెల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ బెజ్జూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు హైద్రాబాద్‌లోని ఆమె నివాసంలో సోమవారం కలిసి శాలువాలు కప్పి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గంలో క్యాబినెట్ మంత్రిగా పదవి దక్కడంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సం దర్భంగా బెజ్జూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలవేళలో ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలలో, కొలువుదీరిన రెండు రోజుల్లోనే రెండు హామీలు అమలు కు శ్రీకారం చుట్టామని అన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ జాజ శివ, దాయ వెంకటేశ్వర్లు (కోడి), వంగరి రమేష్ ఎండి అహ్మద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

సీతక్క గెలిచి, మంత్రి పదవి వచ్చినందుకు...

- మొక్కులు చెల్లించిన జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ సజన



నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు నియోజకవర్గం లో అత్యధిక భారీ మెజార్టీతో గెలిచి రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి వర్గంలో క్యాబినెట్ మంత్రిగా పదవి ఎక్కడంతో సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పోలిబోయిన సజన తాడ్వాయి సమ్మక్క-సారలమ్మ వనదేవతల హార్ప్ గేట్ వద్ద వనదేవతలకు ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా మహిళా విభాగం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోలెబోయిన సజన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యం గా పనిచేస్తామని అన్నారు. సంక్షేమ ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభు త్వం పనిచేస్తుందన్నారు. ప్రజా రంజక పాలనేధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం కొలువు దీరిన రెండు రోజుల్లో అమలుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం స్థాపనకు, కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

మేడారం జాతరకు ఘనంగా ఏర్పాట్లు

- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



నవతెలంగాణ - ములుగు

2024 ఫిబ్రవరిలో జరుగనున్న మేడారం జాతరను ఘనంగా నిర్వహించాలని, భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి ఆదేశాలిచ్చారు. జాతరలో పారిశుధ్యం, రహదారులు, విద్యుత్తు, తాగునీటి లభ్యత, స్నానాల ఏర్పాట్లు, భక్తుల వసతులు తదితర అంశాలవారీగా సంబంధిత అధికారులతో చర్చించి తగు ఆదేశాలిచ్చారు. ఇంత క్రితం జాత రకు రెండు నెలల ముందే జరిగిన కోయ గిరిజన ఇలవేల్పుల సమ్మేళనం ఈ సారి జాతర సమ యంలోనే జరిగేటట్లు చూడాలని, తద్వారా భక్తులకు గిరిజన సాంస్కృతిక వైభవం గురించి బాగా తెలుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి మరోసారి ప్రతిపాదనలు పంపి మేడారం జాతరకు జాతీయ పండుగ హోదా కోసం కృషి చేద్దామని అన్నారు. తద్వారా రాష్ట్ర బడ్జెట్‌కు కేంద్ర నిధులు తోడై జాత రను మరింత ఘనంగా నిర్వహించుకుందామని అన్నారు. వచ్చే వారం ఏటూరునాగారంలోని ఐటీ డీఏ అధికారులు అందరితో సమీక్ష నిర్వహించి జాత ర పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ తన తల్లివంటిదని, ఈ శాఖ ఉద్యోగులు తనను సోదరిలా భావించి తమ సమ స్యలను ఎప్పుడైనా చెప్పుకోవచ్చని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చొంగ్తు సమన్వయం చేయగా శాఖ అదనపు సంచాలకులు శ్రీ విట్టా సర్వేశ్వర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ శ్రీ శంకర్, ట్రైకార్ జీఎం శ్రీ శంకర్, టీఆర్ఐ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కకు పాలాభిషేకం



నవతెలంగాణ - ములుగు

ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రకారం మహాలక్ష్మి పథకం కింద మహిళాలందరికి ఉచితప్రయాణబస్సు సౌకర్యం కల్పించినందుకు ములుగు మండలం లోని రాయిని గూడెం గ్రామంలో ప్రజా సం ఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ కి ముఖ్యమంత్రి అనుములరేవంత్ రెడ్డికి పంచాయితీ రాజ్, గ్రామీణ అభివద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ,రూరల్ వాటర్ డెవలప్ శాఖ మంత్రి డాక్టర్ ధనుసరి సీతక్కకు మహిళలు ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకురాలు కల్తీ పావని మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం మ హిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు నూతన ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడుతు ఎన్నికల ముందుఇచ్చిన హామీలు దశలా వారీగా అమలు చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో మహిళా సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు ఎర్రబెల్లి దేవేందర్ రావు , గుట్ట మీది ముసలయ్య ఆలయ ప్రచారకార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు, మడిపోజు స్వామి, కల్తీ నవీన్, సూత్రాల రాజు,గూడెల్లి సంపత్,వజ్జ పద్మ,జబ్బ సుగుణ, ఆలూరి రమాదేవి, సమ్మక్క ,బింరెడ్డి సరోజన, స్వప్న, చేరుకుల కన్నక్క, విజయ, మమత, గౌతమి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- విప్లవ పార్టీల ఐక్యవేదిక జిల్లా నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కరించాలని విప్లవ పార్టీల ఐక్యవేదిక నాయకులు కోరారు సోమవారం జిల్లా కేంద్రంలోని సీపీయూఎస్ఐ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి జాడిగట్టన్న అధ్యక్షత వహించగా సీపీఐఎంఎల్(లిబరేషన్) జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్, ఐఎస్టియు రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ చంద్రగిరి శంకర్, సిపియుఎస్ఐ పార్టీ జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మణ్ హాజరై మాట్లాడుతూ... ముందుగా తెలంగాణలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వానికి అదేవిధంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద రోజులలో అమలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటన స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు పాలన కొనసాగాలని కోరారు. జిల్లాలో నిరుపేదల పక్షాన సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యల కోసం విద్యా వైద్యం, ఉపాధి, రైతాంగ సమస్యలు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు, భవన నిర్మాణ కార్మికులు పక్షాన నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో సి పి యు ఎస్ ఐ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జాడిగట్టన్న, సీపిఐఎంఎల్(లిబరేషన్) జిల్లా కమిటీ సభ్యులు ఆకునూరి జగన్, కసరవెల్లి కుమార్, సాద శ్రీనివాస్, దారకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



కోటగుళ్లలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల ప్రాంగణంలో గోమాతలకు చివరి సోమవారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాస ఉత్సవాలలో భాగంగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు నరేష్ కార్యక్రమాలను ప్రా రంభించారు. అనంతరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నందీశ్వరునికి స్వామి వారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. మహిళలు దీప దానాలు చేయడంతో పాటు నందీశ్వరుడు, తులసి, మేడీ, రావి ఉసిరి, మారేడు, నాగదేవుని, పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. అనంతరం అర్చకులు నరేష్ భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలు అందజేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది.

సూపరింటెండెంట్ నవీన్‌కుమార్ పూజలు

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం భూపాలపల్లి ప్రధాన ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలోని గో శాల గోమాతలకు పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

శ్రీ నాగలింగేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ నాగ లింగేశ్వర స్వామి రెడ్డి గుడి దేవాలయం లో సోమవారం శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా స్వామివారి కల్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఆటో డ్రైవర్లను ప్రభుత్వమే ఆదుకోవాలి

- గోరంట్ల సాంబశివరావు ఆంజనేయ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఆటో డ్రైవర్లను ప్రభుత్వమే ఆదుకోవాలని శ్రీ ఆంజనేయ ఆటో యూని యన్ గోవిందరావుపేట మండల గౌరవ అధ్యక్షుడు గోరంట్ల సాంబశివరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆటో యూనియన్ అధ్యక్షులు ధోని సాయిలు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు గోరంట్ల సాంబశివరావు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో మండలంలోని సమీప గ్రామాలకు ఆటోలు నడపలేక పోతున్నామని అన్నారు. ఆటోలు ఎక్కే వాళ్లే కరువయ్యారని చల్వా యి, గోవిందరావుపేట, మచ్చాపూర్ గ్రామాల మధ్య నిరంతరం పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులు నడుస్తుండడంతో మహిళలు బస్సులను ఆశ్రయిస్తూ ప్రయాణం చేస్తున్నారని అన్నారు. ఆటో డ్రైవర్లను కూడా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

భూపాలపల్లి ఎమ్మెల్యేగా గెలుపొంది తొలిసారిగా జిల్లాకు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును జిల్లా కాంగ్రెస్ నేత ఎర్రబెల్లి పున్నం చందర్ రావు నేతృత్వంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం జరిగిన విజయోత్సవ ర్యాలీలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము,టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజ్ రమేష్, జిల్లా నాయకులు మల్సాని



రాజేశ్వర్ రావు, ఏలేటి శివారెడ్డి, కొత్తూరి రవీందర్ రెడ్డి, పడిదల ప్రకాష్ రావు, బద్దం మోహన్ రెడ్డి, వీణవంక సునీల్, పొలంపల్లి శంకర్, దేవునూరి నరేష్, ఏలేటి నరసింహారెడ్డి, ఎండీ రఫీ, బండారి రాజు తదితరులున్నారు.


ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ - ములుగు

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి చోటు కల్పిస్తూ ఓటరు జాబితా పకడ్బందిగా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటరు ధృవీకరణ, ఓటరు జాబితా తయారీ వంటి పలు అంశాలపై ఆయన సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ రెవిన్యూ తో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ 2024 కు ముందు



పోలింగ్ కేంద్రంలో 1450 కంటే ఎక్కువ ఓటర్లు ఉండకుండా పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు జాబితాలో మరణించిన ఓటర్ల వివరాలు తొలగింపు, ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా జాబితా, అడ్రస్ ను, పోలింగ్ కేంద్రాల జిఐఎస్ ద్వారా క్యాప్చరింగ్, ప్రత్యామ్నాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు జాబితా చేపట్టిన సమాచారాన్ని సంబంధిత అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. జనవరి 6, 2024న ముసాయదా ఒటరు జాబితా విడుదల చేసి, జనవరి 22, 2024 వరకు సదరు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, ఫిబ్రవరి 2, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, ఫిబ్రవరి 8, 2024న తుది ఓటరు జాబితా రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండి నూతనంగా ఓటుహక్కు పొందుతున్న వారి జాబితా ప్రత్యేకంగా రూపొందించాలని, అదే సమయంలో వివిధ వయసులో గల వారి జాబితాను ప్రత్యేకంగా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఓటరు జాబితా రూపకల్పన కీలకపాత్ర పోషిస్తుందని అర్హులైన వారందరికీ తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో ఎన్నికల విభాగం సూపర్ ఇండెంట్ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

బీఎంఎస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుంది



బీఎంఎస్ నాయకులు అప్పాని శ్రీనివాస్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుందని, దానికి నిదర్శనం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ మేనిఫెస్టోలో సింగరేణి కార్మికుల ఇన్‌కమ్‌టాక్స్, రీ ఎంబర్స్‌మెంట్‌ను ఒప్పించి పెట్టించామని ఆసంఘం భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. సోమవారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-5 గని గెట్ మీటింగ్ పిట్ కమిటీ నాయకులు పని రమేష్, మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా శ్రీనివాస్ హాజరై ప్రసంగించారు. సింగరేణి కార్మికుల కష్టార్జితం రూ.5,000కోట్ల రాయల్టీ టాక్స్ కింద రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు చెల్లిస్తుండగా దాని నుండి కార్మికులు కట్టే రూ.600 కోట్ల బీఎంఎస్ ఇప్పిస్తామంటే మిగతా కార్మిక సంఘాలకు మింగుడు పడడం లేదని ఆరోపించారు. ప్రైవేటీకరణపై ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, టీబీజికేఎస్ మొసలి కన్నీరు కారుస్తున్నాయని విరుచుకుపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యజమాన్యంపై తీవ్రంగా ఒత్తిడి చేసి చట్ట బద్దమైన బొగ్గు గనులను వేలంలో పాల్గొనకుండా చేస్తే ఏంచేశారని ప్రశ్నించారు. ఏఎమ్ఆర్ ఎవరి బినామీ కంపెనీ అని టీబీజీకేఎస్‌ను ప్రశ్నించారు. సింగరేణి సంస్థను కాపాడే ఏకైక కార్మిక సంఘం బీఎంఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు రెణికుంట్ల మల్లేష్, రాసకట్ల నర్సింగరావు, ఈర్ల సదానందం, అటుకుల రాజిరెడ్డి, కటకం శ్రీనివాస్, మల్లేష్, సమ్మయ్య, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నిరంకుశ అరాచక పాలన నుంచి ప్రజలకు విముక్తి: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్

నవతెలంగాణ-ములుగు

రాష్ట్రంలో బీఆర్ఎస్ 10ఏండ్ల నిరంకుశ, అరాచక పాలనకు తెలంగాణ ప్రజలు విముక్తి కలిగించినందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ప్రాజెక్టులు, రీడిజైన్‌ల పేరుతో లక్షల కోట్ల రూపాయలు లూటీ చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ అమలు చేసి తీరుతుందని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించారని అన్నారు. మిగతా హామీలను కూడా కాంగ్రెస్ పార్టీ అమలు చేసి తీరుతుందన్నారు. ప్రజా సమస్యలకు అడ్డుగా ఉన్న ప్రగతి భవన్ కంచ తొలగించి ప్రజాభవన్‌గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. రూ.ల క్షల కోట్ల అప్పులో ఉన్న రాష్ట్రాన్ని గాడిలోకి తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలు సీతక్క సేవలను గుర్తించి ఎలాంటి మాయమాటలకు తలొగ్గ కుండా సీతక్కను భారీ మెజార్టీతో గెలిపించినందుకు రుణపడి ఉంటామన్నారు. ములుగు నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగే అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రతి పేదవాడికి అందేవిధంగా చొరవ చూపాలన్నారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్ల పల్లి రాజేంద్ర గౌడ్, ఇర్సవడ్ల ఎంకన్న, బైరెడ్డి భగవాన్‌రెడ్డి, బోల్లు దేవేందర్, గుమ్మడి సోమయ్య, చింతనిప్పుల భిక్షపతి, బానోతు రవిచందర్, పల్లె జయపాల్ రెడ్డి, చాంద్ పాషా, వంగ రవి యాదవ్, అహ్మద్‌పాషా, మట్టవాడ తిరుపతి, పౌడల ఓంప్రకాష్, తదితరులు పాల్గొన్నారు



రైస్‌లవ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని మొట్లపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో రైస్‌లవ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పుల్లూరి ఫిలిప్ రాజు, డీఈఓ రాంకుమార్, ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి సమక్షంలో సోమవారం ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం డీఈఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థితో పాటు హాజరైన తల్లిదండ్రులకు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. మదర్‌థెరిసా సూక్తి ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే సామెతను పాఠశాల ద్వారా రుజువు చేసిన స్వచ్ఛంద సంస్థను అభినందించారు. అనంతరం డీఈఓ పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరహరి పద్మ వెంకట రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ ఆల్లా గోపాల్, ఏఎస్సై వెంకటరత్నం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరేషాన్.. పరేషాన్ .. జంప్ జిలానీల పరేషాన్..!

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

ఈ నెల 27న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీల వ్యవహారం లాగానే కార్మిక సంఘం యూనియన్లలో కూడా జంప్ జిలానీలా పరేషాన్ మొదలైంది. గోడ మీద పిల్లిలా ఉంటూ అవకాశం వచ్చినప్పుడు అదును చూసి గెలిచే సంఘంలోకి వెళ్లడం లేదా గెలిచాక వెళ్లి జాయిన్ కావడం ఒక మోస్తరు నాయకులకు పరిపాటిగా మారిందని కార్మికుల్లో చర్చ మొదలైంది. అలాగే అప్పటివరకు కష్టనష్టాలు, వ్యయ ప్రయాసాలకోర్చి సంఘాన్ని నెట్టుకొచ్చిన నాయకులకు జంప్ జిలానీలు కొరకరాని కొయ్యలా మారడం మరో విశేషం. చేరికలతో సంఘం బలప డుతుందని నాయకులు కోరుకోవడం సహజమే అయి నప్పటికీ కొంత తలనొప్పిగా మారుతుందని గ్రహిం చినప్పటికీ తలలు పట్టుకోవడం వారివంతవుతుంది. జంప్ జిలానీలు తమ స్వార్థం కోసం, తమ పనులు చక్కబెట్టుకోవడానికి గెలిచే సంఘంలోకి, అలాగే గెలిచే రాజకీయ పార్టీలోకి వెళ్లడం, నోరేళ్ల పెట్టడం మన వంతు అని, వీరితో సింగరేణికి, సదరు కార్మిక సంఘానికి ప్రమాదం పొంచి ఉంటుందని కార్మికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. భూపాలపల్లి ఏరియాలో గుర్తింపు సంఘంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్), ప్రాతినిధ్య సంఘంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)లు కొనసాగుతున్నాయి. వీటితోపాటు కార్మిక ప్రాచుర్యంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ), సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్‌టీయూసీ), సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్(బీఎంఎస్), తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం(టీఎస్‌యూఎస్), హెచ్ఎంఎస్ తదితర కార్మిక సంఘాలు ఉన్నాయి. ప్రధానంగా బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం టీబీజీకేఎస్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్‌టీయూసీ, సీపీఐ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఏఐటియుసిలకు అధిక శాతం కార్మికులు సభ్యత్వాలను నమోదు చేసుకుని ఉన్నారు. ఈమూడు సంఘాల మధ్యనే త్రికోణ పోటీ నెలకొని ఉంటుందని కార్మికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నేపథ్యంలో ఐఎన్‌టీయూసీ నాయకులు తమకు గుర్తింపు సంఘంగా ఏర్పడే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నప్పటికీ, కార్మికులు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సిన అవసరం ఉన్నది. ఇప్పటికే దాదాపు ప్రధాన సంఘాలన్నిటికీ అవకాశం ఇచ్చిన కార్మికులు తమ సమస్యలు, డిమాండ్లు పట్టించుకొని, పరిష్కారం దిశగా పయనించే కార్మిక సంఘానికి పట్టం కట్టాలని గట్టిగా ఫిక్స్ అయిన సంగతి చెప్పకనే చెబుతున్నారు.

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మమన్‌యాదవ్ ఎన్నిక

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా ములుగు మండలం కొసిందేవిపేట గ్రామా నికి చెందిన ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మేడుదుల మమన్‌యాదవ్ ఎన్ని కయ్యారు. ఢిల్లీలోని డీడీ మైదానంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న 69వ జాతీ య మహాసభలలో మమన్‌యాదవ్ ఎన్నికయ్యారు. గతం లో కళాశాల అధ్యక్షులుగా, ములుగు నగర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా నియమించినందుకు రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలిపారు.

ఉపాధ్యాయుల పదోన్నతి అమలు చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణలో చేపడుతున్న ఉపాధ్యాయ పదోన్నతులు ఎస్‌జిటి నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని టెట్ క్వాలిఫైడ్ ఎస్‌జిటి ఉపాధ్యాయులు అల్లంరాజు, రాకేష్‌రెడ్డిలు కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందని కాని ఉపాధ్యాయ పదోన్నతులు చేపట్టడంపై ఎలాంటి స్టే ఇవ్వలేదని గుర్తు చేశారు. ఉపాధ్యాయ పదోన్నతుల్లో క్యాడర్ మార్పు జరిగితే టెట్ తప్పనిసరి అని ఎన్‌సిటిఈ నిబంధనలు ఉన్నాయన్నారు. 2010 కన్నా ముందు ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులకు కూడా పదోన్నతి పొందాలంటే టెట్ తప్పనిసరి అని ఎన్‌సిటిఈ పేర్కొందన్నారు. 2012 నుండి టెట్ అర్హత కలిగిన వారు ఉద్యోగంలో నియమించబడ్డారని తెలిపారు. టెట్ అర్హత లేకుండా ఉద్యోగంలో నియమించిన వారు కూడా ఉపాధ్యాయ పదోన్నతి పొందాలంటే టెట్ అర్హత తప్పనిసరి అన్నారు. 2012 కన్నా ముందు నియమించిన ఉపాధ్యాయులు చాలామంది టెట్ అర్హత సాధించి ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం చేపట్టబోయే ఉపాధ్యాయ పదోన్నతుల్లో జిల్లాల వారీగా, సబ్జెక్టు వారిగా టెట్ అర్హత సాధించిన వారు సరిపడా ఉన్నారని వివరించారు. 1998 డీఎస్సీ వారు సైతం కొన్ని జిల్లాల్లో అర్హత సాధించి ఉన్నారన్నారు. దానికి సంబంధించి డైరెక్టరేట్ స్కూల్ ఎడ్యుకేషన్‌లో ఆన్‌లైన్ టీచర్ డేటా ఎంట్రీ చేసి ఉన్నారని తెలిపారు. అందులో టెట్ క్వాలిఫికేషన్ సంబంధిత సమాచారం తీసుకున్నారని చెప్పారు. తెలంగాణ నూతన ప్రభుత్వం ఎన్‌సిటిఈ నిబంధనలకు అనుగుణంగా ఉపాధ్యాయ పదోన్నతులను చేపట్టాలని కోరారు.

మంత్రి కొండా సురేఖను కలిసిన మోతీలాల్



నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్ర అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన కొండ సురేఖ - మురళీ దంపతులను హైదరాబాదులో సోమవారం కాశిబుగ్గకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భూక్య మోతిలాల్ నాయక్ కలిసి పూల బోకే అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ తన గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చేసిన కృషి మరువలేనిదని, ప్రతి ఒక్కరు ఎంతో కష్టపడ్డారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు మోతిలాల్ తెలిపారు.

కలెక్టర్, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని భేటీ

నవతెలంగాణ-సుబేదారి



వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కలెక్టరేట్‌లో కలెక్టర్ సిక్త పట్నాయక్ తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్, కాజీపేట తహశీల్దార్ భావ్ సింగ్, రెడ్ క్రాస్ ఈసీ మెంబెర్ ఈవి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన వైద్యుల మధుసూదన్ రెడ్డి ట్రాక్టర్లో వరి ధాన్యం తరలిస్తుండగా ఆదివారం ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి అక్కడికక్కడే మరణించాడు. సోమవారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సందర్శించి మధుసూదన్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్, ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, ఉప సర్పంచ్ సునీత సాంబరెడ్డి, దూదిపాల రాజిరెడ్డి, చల్లా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని నేరేడుపల్లికి చెందిన కాదారి శంకర్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు సోమవారం మాజీ సర్పంచ్ జనగాం మంజుల సత్యనారాయణ సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కటకం రాజకుమార్, మోత్కూర్ భాస్కర్, మంద రాజయ్య, పల్లె కష్ణయ్య, ఆకుతోట సతీష్, కటకం జనార్ధన్, నోముల రవి, గాజర్ల సదయ్య, చలమల శివారెడ్డి, పల్లె కోటి, ఎర్ర రమేష్, మడికొండ కుమార్, దామెర చిరంజీవి పాల్గొన్నారు.

గ్రంథాలయంలో మరుగుదొడ్ల నిర్మాణం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సోమవారం రోజున జిల్లా గ్రంథాలయ సంస్థ హనుమకొండ నందు రూ.12లక్షల వ్యయంతో గ్రంథ పాఠకుల సౌకర్యార్థం నిర్మించిన మరుగు దొడ్లను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ అజీజ్ ఖాన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి శేశిజ దేవీ, జూనియర్ అసిస్టెంట్స్ సంతోష్ , కుమారస్వామి, రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , గ్రంథ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలపై ప్రత్యేక నిఘా : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-మట్టెవాడ



అంతకు ముందే ఆడపిల్లలు కలిగి తిరిగి గర్భం దాల్చిన మ హిళలు వారి కుటుంబ సభ్యులపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామని హనుమకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు పేర్కొన్నారు. గర్భస్త పూర్వ, పిండ లింగ నిర్ధారణ చట్టంపై జిల్లా స్థాయి అడ్వైసరీ కమిటీ సమావేశం సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో కమిటీ చైర్మన్ డిఎంహెచ్వోగా ఆయన అధ్యక్షతన నిర్వహించిన పిసిపిఎన్డిటి అడ్వైసరీ కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అప్పటికే ఆడ సంతానం కలిగి ఉండి తిరిగి గర్భం వచ్చిన వారిపైన ప్రత్యేక శ్రద్ధ చూపుతూ స్వచ్ఛంద సంస్థలు, ఐసిడిఎస్ ఐకెపి మెప్మా, వారితో కలసి గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమంతో పాటు స్కానింగ్ సెంటర్ లపై నిఘా పెంచుతామన్నారు. చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలు 104,1098 లేదా డయల్ 100 కి తెలియచేయాలన్నారు.

ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎండి యాకూబ్ పాషా, గైనకాలజిస్ట్ లు డాక్టర్ఏ నిరంజని దేవి, డాక్టర్ ఉషా రాణి, లీగల్ అడ్వైసర్ రేవతి దేవి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మానస, ఎఫ్ఎంఎం స్వచ్ఛంధ సంస్థ నుండి ఇ.శ్రీకాంత్, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి, ఎస్ఓ ప్రసన్నకుమార్, డిప్యూటీ డెమో కె.ప్రసాద్ లు పాల్గొన్నారు.

18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



నవతెలంగాణ-వరంగల్

18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటరు ధవీకరణ, ఓటరు జాబితా తయారీ వంటి పలు అంశాలపై ఆయన సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరంగల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య, ఎన్నికల ప్ర్యవేక్షకులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ ఓటర్ల నమోదుకు 2024 జనవరి 1 ప్రామాణికంగా తీసుకుకోవాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ 2024కు ముందు పోలింగ్ కేంద్రంలో 1450 కంటే ఎక్కువ ఓటర్లు ఉండకుండా పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు జాబితాలో మరణించిన ఓటర్ల వివరాలు తొలగింపు, ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమోగ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు.

పోలింగ్ కేంద్రాల వారీగా జాబితా, అడ్రస్ ను, పోలింగ్ కేంద్రాల జీఐఎస్ ద్వారా క్యాప్చరింగ్, ప్రత్యామ్నాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు జాబితా చేపట్టిన సమాచారాన్ని సంబంధిత అధికారులు పరిశీలిం చాలని ఆదేశించారు. 2024 జనవరి 6న ముసా యదా ఓటరు జాబితా విడుదల చేసి, జన వరి 22 వరకు సదరు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, ఫిబ్రవరి 2లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు. 18 ఏళ్లు నిండి నూతనం గా ఓటు హక్కు పొందుతున్న వారి జాబితా ప్రత్యేకంగా రూపొందించాలని, అదే సమయంలో వివిధ వయసులో గల వారి జాబితాను ప్రత్యేకంగా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు .రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఓటరు జాబితా రూపకల్పన కీలకపాత్ర పోషిస్తుందని అర్హులైన వారందరికీ తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

నాయిని రాజేందర్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన టీఎన్జీవోస్

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో యూనియన్ నేతలు వరంగల్ పశ్చిమ శాసనసభ్యునిగా ఎన్నికైన నాయని రాజేందర్‌రెడ్డి మొదటిసారిగా నగరానికి విచ్చేసిన సందర్భంగా కలెక్టరేట్ ముందు ఘనస్వాగతం పలికి పెద్ద ఎత్తున సన్మానం చేసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం అనునిత్యం కొరకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ నగర అభివృద్ధి కొరకు,ప్రజల సంక్షేమం కొరకు శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి పనిచేస్తామని వారికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ముందు ఉద్యోగులు పెద్దఎత్తున బాణాసంచా కాల్చి నాయిని రాజేందర్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నాయకులు శ్యామ్ సుందర్,కత్తి రమేష్, మోయిస్, లక్ష్మి ప్రసాద్, జిల్లా నాయకులు సలీం, రాజమౌళి, సురేష్, రాజీవ్, రామ్ ప్రసాద్,ప్రణయ్, అనుప్, పైడిరాజు, రామాంజనేయులు, అలీ, రమేష్, ప్రవీణ్, అజీమ్, ఎర్రా ప్రగడ, హరినాథ్, అశోక్ ఉద్యోగులు హాజరైనారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



నవతెలంగాణ-వేలేరు

ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా తన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఆరోగ్య సంబంధిత సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని వేలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విశాలి ఉద్బోధించారు. స్థానిక తెలంగాణ గురుకుల పాఠశాల కళాశాలలో జరిగిన ఆరోగ్య అవగాహన సదస్సు లో ఆమె పాల్గొని ప్రసంగించారు. శారీరక మానసిక వికాసం కోసం ప్రతిరోజు క్రీడల్లో పాల్గొనాలని ఆమె తెలిపారు. సమయ పాలన పాటిస్తూ ఉదయాన్నే వ్యాయామం చేయాలన్నారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యు కేటర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిపి షుగర్ వ్యాధులకు దూరంగా ఉండాలంటే మానసిక ఒత్తిడిని అధిగమించాల ని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కుమారస్వామి ఏఎన్ఎం రమాదేవి ఏపీఆర్ ఎస్అండ్‌జెసి ప్రిన్సి పాల్ డాక్టర్ అజయ్‌కుమార్, స్టాఫ్‌నర్స్ యమునా పాల్గొన్నారు.

ఆకారపు గుడిలో కాశి విశ్వేశ్వరస్వామికి విశేష పూజలు

నవతెలంగాణ-మట్టెవాడ

కాశీ విశ్వేశ్వర స్వామి స్వామి దేవస్థానం ఆకారపు వారి గుడిలో కార్తీక మాసపు చివరి సోమవారం సందర్భంగా వివిధ పూలతో అలంకరించి పుష్పర్చనలు నిర్వహించడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. వరంగల్ స్టేషన్ రోడ్డులో చరిత్ర ప్రసిద్ధిగాంచిన పురాతన దేవాలయం అయిన ఆకారపు గుడిలో ఆలయ ప్రధాన అర్చకులు లంక శివకుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, బిల్వ అర్చనలు, జ్వాలా తోరణం, ఆకాశ దీపం లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో భక్తుల తాకిడి విపరీతంగా పెరిగింది. ఆఖరి సోమవారం పురస్కరించుకొని ఉదయం 5 గంటల నుండి స్వామివారికి ఆలయ అర్చకులు గూపతి పూజా, అర్చనలు, అభిషేకాలు, నిర్వహించారు. ఆలయ ట్రస్టీ ఫౌండర్ ఆకారపు హరీష్ స్వాతి దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేకంగా 50 కేజీల వివిద రకాల పుష్పాలతో అలంకరణ పుష్పర్చనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎన్ వెంకట్రావుఅన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు తీర్థ ప్రసాద వితరణను అంద చేశారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి, సునీత, శార్వాణి, జానకి దేవి, విజయ, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరామలింగేశ్వరాలయంలో ....

నెక్కొండ : నెక్కొండలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో చివరి కార్తీక సోమవారం పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఆలయంలో మూలవిరాటుకు ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రీ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అభిషేకాలతోపాటు భక్తులు పూజాధి కార్యక్రమాలు చేపట్టారు.

అంతిమ సంస్కారానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మట్టెవాడ

పేద ఆర్యవైశ్య కుటుంబ పెద్ద మృతిచెందగా అంతిమ సంస్కారానికి పట్టణ ఆర్యవైశ్య సంఘం తరపున మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు ఆర్థిక సాయాన్ని అందజేశారు. వరంగల్ ఎల్లం బజార్‌కు చెందిన గంప రామనాథం (73) మరణించగా విషయం తెలుసుకున్న ప్రకాష్‌రావు ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపి రూ.4 వేలు అందజేశారు. ఈ పరామర్శలో వల్లభు సూర్యనారాయణ, పుల్లూరు మధుసూదన్, పిన్న నాగరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ఎన్ఎస్‌యూఐ నాయకుడికి పరామర్శ

నవతెలంగాణ-నెక్కొండ

ఎన్ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్‌నాయక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పరామర్శించారు. నెక్కొండ మండలం పత్తిపాక తండాకు చెందిన శ్రీకాంత్ ఆసుపత్రిలో చికిత్స చేసుకుంటుండగా రంజిత్‌రెడ్డి వెళ్లి శ్రీకాంత్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొల్లి వెంక టసుబ్బారెడ్డి, కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, గుంటు పల్లి ప్రభాకర్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డిలు శ్రీకాంత్‌ను పరామర్శించారు.